

## టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ ఎం. హనుమంతరావు**


యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ప్రకృతి విపత్తులు సంభవించిన సందర్భాల్లో వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నేడు జిల్లాలో ప్రయోగాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 22, డిసెంబర్ 2025 | 16 పేజీలు





# పల్లె సారథులకు సమస్యల స్వాగతం

- గెలిచిన కేంద్ర, రాష్ట్రాల నిధులు సమస్యలతో సహవాసం చేస్తున్న గ్రామాలు
- నేడు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు
- తొలగిపోనున్న ప్రత్యేక అధికారుల పాలన
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1779 గ్రామాల్లో పూర్తయిన ఎన్నికలు
- పల్లె సారథులకు సమస్యల స్వాగతం
- నమ్మకం నిలబెట్టుకోవడమే అసలైన సవాల్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో 1779 గ్రామాల్లో నేడు కొత్తపాలకవర్గాలుకొలువుదీరుతున్నాయి. వాస్తవ ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీ స్థానాలకు ,4388 వార్డు స్థానాలకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు 3704 వార్డు స్థానాలకు ,నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీ స్థానాలకు, 7494 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు .నల్గొండ జిల్లాలో మూడు గ్రామ పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయి. 17 82 గ్రామ పంచాయతీలకు, 15586 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు ఏర్పాట్లు పూర్తి చేశారు.

నెలల తరబడి కొనసాగిన ప్రత్యేక అధికారుల పాలనకు తెరపడగా, గ్రామాల భవితవ్యాన్ని మలచే బాధ్యత మళ్లీ ప్రజాప్రతినిధుల చేతికి చేరింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పథకాల రూపంలో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని సమర్థంగా వినియోగించడమే కొత్త సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు ఎదురవుతున్న ప్రధాన సవాల్‌గా మారింది. తాగునీరు, డ్రైనేజీ, గ్రామీణ రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం, పన్నుల వసూలు వంటి మౌలిక సమస్యలతో చాలా గ్రామాలు ఏళ్లగా సహవాసం చేస్తున్న పరిస్థితి ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆశలు ఇప్పుడు కార్యరూపం దాల్చాల్సిన దశకు చేరాయి. గ్రామాభివృద్ధి పేరుతో గత పాలకవర్గాల సమయంలో చేపట్టిన పనుల్లో కొన్ని అర్ధాంతరంగా నిలిచిపోగా, మరికొన్ని నిధుల లేమి, అనుమతుల ఆలస్యంతో ముందుకు సాగలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కొత్త పాలకవర్గాలు

2 లో..



# వర్గాలు వద్దు.. అభివృద్ధే ముద్దు

- గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి
- నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం
- ఓడిన అభ్యర్థులు అధైర్య పడొద్దు
- అండగా ఉంటాం
- నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**కోదాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

ప్రజలు ఎంతో ఆశతో గెలిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని గ్రామస్థాయిలో సైతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టారు. అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారు. పార్టీలను, వర్గాలను పక్కకు పెట్టండి. అభివృద్ధిపై దృష్టి సారించండి. గ్రామాల అభివృద్ధిలో పరుగులు పెట్టండి. నిధులు రప్పించేందుకు కృషి చేయండి. అభివృద్ధిలో గ్రామాలను అగ్ర భాగాన నెలపాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడలో ఆదివారం నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలు

2 లో..

### ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీల్లో..

# కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న 828 మంది మహిళా సర్పంచులు
- రంగులతో ఆకర్షణీయంగా ముస్తాబైన గ్రామపంచాయతీల భవనాలు
- నేడు మొదటి సమావేశం
- నిర్వహఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేడు గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వము ఎన్నికలను నిర్వహించగా కొత్త పాలకవర్గాలు ఎన్నికయ్యాయి. నేడు నూతన పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 18 వరకు ఎన్నికల కోడ్





2 లో..

## పల్లె సారధులకు సమస్యల స్వాగతం

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధ్యతలు చేపట్టిన వెంటనే పెండింగ్ పనులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక అధికారుల పాలనలో పరిపాలనా నిర్ణయాలు వేగంగా తీసుకున్నప్పటికీ, ప్రజాప్రతినిధులు లేని లోటు గ్రామాల్లో స్పష్టంగా కనిపించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను నేరుగా వినే వేదిక లేకపోవడంతో అనేక అంశాలు అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే మిగిలిపోయాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కొత్త పాలకవర్గాలు ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, పాలనలో పారదర్శకత పాటించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించడం, అభివృద్ధి పనులపై సమాచారాన్ని బహిర్గతం చేయడం, పన్నుల వసూలులో సమానత్వం పాటించడం వంటి అంశాలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కీలకంగా మారనున్నాయి. మొత్తానికి, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని గ్రామ పాలన కొత్త మలుపు తిరిగిన వేళ, సమస్యల భారంతో ముందుకు సాగుతున్న ఈ పల్లెలకు కొత్త సారధులు ఏ స్థాయిలో న్యాయం చేస్తారన్నదే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**అడుగడుగునా మౌలిక సమస్యలు...**

జిల్లాలోని అనేక గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. వేసవి సమీపిస్తుండటంతో బోర్లు ఎండిపోవడం, మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం, విద్యుత్ లోపాలు గ్రామస్థులను ఇబ్బంది పెడుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థల లేమి వల్ల వర్షాకాలంలో రోడ్లు మురికిగా మారడం, పారిశుధ్య లోపాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ రహదారులు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం అనేక చోట్ల అర్ధాంతరంగా నిలిచిపోయింది. గత పాలకవర్గాల హయాంలో మంజూరైన పనులు నిధుల కొరత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అనుమతుల ఆలస్యంతో పూర్తికాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనపై మిశ్రమ స్పందన....ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడంతో గత నెలలుగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పాలన కొనసాగించారు. పరిపాలనా నిర్ణయాలు వేగంగా తీసుకున్నప్పటికీ, ప్రజల సమస్యలను నేరుగా వినే ప్రజాప్రతినిధులు లేకపోవడం పెద్ద లోటుగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. చిన్నచిన్న సమస్యలకే మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కొత్త పాలకులపై భారం....**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఇప్పుడు ప్రజల చూపు నిలిచింది. గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించడం, పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పన్నుల వసూలులో సమానత్వం, అభివృద్ధి పనులపై సమాచారం ప్రజలకు తెలియజేయడంవంటి అంశాలు ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకునేందుకుకీలకంగామారనున్నాయి. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహం, రైతులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై కొత్త పాలకవర్గాలు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ముందున్న దారి సవాళ్లతో కూడినదేమొత్తానికి, ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామ పాలన కొత్త మలుపు తిరిగిన వేళ, నిధులు ఉన్నా అవి ఫలప్రదంగా మారాలంటే ప్రజాప్రతినిధుల సమన్వయం, నిజాయితీ, పరిపాలనా అవగాహన అవసరం. సమస్యలతో సహవాసం చేస్తున్న పల్లెలకు కొత్త సారధులు ఎంతవరకు న్యాయం చేస్తారన్నదే రానున్న రోజుల్లో తేలనుంది.

## వర్గాలు వద్దు.. అభివృద్ధే ముద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఈ నేపథ్యంలో నూతన పాలకవర్గాలు వెనకడుగు వేయకుండా అభివృద్ధిలో దూసుకుపోవాలన్నారు. ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలలో వర్గాలకు తావివ్వ వద్దని, అందరూ ఐక్యంగా ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని ఆ తర్వాత అభివృద్ధిలో పార్టీలకతీతంగా అంతా భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీలో వర్గాలు సృష్టిస్తే సహించేది లేదని క్యాడర్ ను మంత్రి హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుందని జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ఓడినంత మాత్రాన అధైర్య పడద్దని అండగా ఉంటామన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేసే వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత ఉంటుందని, నిరుత్సాహ పడవద్దన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో ఇప్పటికే అభివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొంటూ కోదాడ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా ఉంచటంతో పాటు ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వచ్చే శాసనసభ ఎన్నికల్లో కూడా తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తామని కంటున్న కలలు కలలుగా మిగులుతాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచుల స్థానాలు గెలుచుకోవడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రధాన భూమిక వహించాయని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారన్నారు. అహర్నిశలు శ్రమించిన పార్టీ క్యాడర్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ విధంగానే పనిచేసి జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా పార్టీని ముందు వరుసలో ఉంచాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అభివృద్ధిలో రాజీపడకుండా ప్రభుత్వము పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో కూడా కొత్తగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధిలో రాజీ పడకుండా పనిచేసి ప్రజల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుఎర్నేని వెంకటరత్నం బాబు కందుల కోటేశ్వరరావు తూమాటి వరప్రసాద్ రెడ్డి నల్లపాటి శ్రీను మండల పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అమల్లో ఉండడంతో విజయోత్సవ సంబరాలు నిర్వహించలేదు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ర్యాలీలు, సభలు, బాణాసంచా కాల్చడం నిలిపివేశారు. నేడు ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు ఊరేగింపులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ భవనాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రంగులు వేశారు. మైనర్ మరమ్మతులు ఉండడంతో చేయించారు. రంగులు వేయడంతో గ్రామపంచాయతీల భవనాలు ఆకర్షణీయంగా తయారయ్యాయి. కొన్నిచోట్ల నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మించి ప్రారంభించారు. నూతన భవనాలలో కొత్త సర్పంచులు కొలువు దీరనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు పక్కా, కొత్త భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. దీంతో నిర్మాణ పనులు చేపట్టి ప్రారంభోత్సవం చేశారు. సదరు కొత్త భవనాల్లో నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టనున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గాలు నేడు ప్రమా ణ స్వీకారం చేయనున్నారు. అదేవిధంగా సూర్యా ఎట జిల్లాలో 217 మంది మహిళా సర్పంచులు, నల్లగొండ జిల్లాలో 410 మంది మహిళా సర్పంచులు యాదాద్రి భువనగిరి జిల్లాలో 201 మంది మహిళా సర్పంచులు మొత్తంగా 828 మంది మహిళా సర్పంచులు ప్రమాణ స్వీకారం నేడు చేయనున్నారు. ప్రభుత్వము రిజర్వేషన్లు కల్పించడంతో మహిళా సర్పంచులు కూడా 50!! వరకు ఎన్నికయ్యారు. మహిళా సర్పంచులు కూడా గ్రామాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వహించనున్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్న మహిళలు రాజకీయ రంగంలో కూడా రాణిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో పాటు సమానంగా వివిధ రంగాలలో పోటీ పడుతున్నారు. పాలకులు కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి పొదుపు పాటిస్తూ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. కుటుంబాలను పోషించుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం పథక నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యత కూడా మహిళలకు అప్పగించారు. అంగన్వాడి కేంద్రాలను నిర్వహించే బాధ్యత కూడా మహిళలకు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు ఎక్కువ శాతం వినియోగించుకుంది మహిళలే. ప్రభుత్వం కూడా మహిళలకు వివిధ రంగాలలో పెద్దపీట వేస్తుంది. పెట్రోల్ బంకులు కూడా మహిళలకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ మరోవైపు సర్పంచులుగా ఎన్నికైన మహిళలు గ్రామ అభివృద్ధిలో కూడా ప్రధాన భూమిక వహించనున్నారు. కాగా నేడు ప్రమాణస్వీకారం అనంతరం నూతన పాలకవర్గాలను పలువురు సన్మానించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రమాణ స్వీకారోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడంతోపాటు సన్మాన కార్యక్రమాలు కూడా చేయనున్నారు. మొదటి సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ లు గ్రామాభివృద్ధికి సంబంధించి మాట్లాడుతారు. మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు అంతగా ముందుకు సాగలేదు. నిధుల కొరతతో పెండింగ్‌లో ఉన్నాయి. నూతన పాలకవర్గాలకు సమస్యలు సవాలుగా మారనున్నాయి. ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన నేపథ్యంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిన బాధ్యత నూతన పాలకవర్గాలపై ఉంది. ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నూతన పాలకవర్గాలు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

## టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

టేబుల్‌టాప్ (మాక్) ఎక్సర్‌సైజ్ కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు చౌటుప్పల్‌లోని డివిస్ ల్యాబ్‌లో నిర్వహించనున్న ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణనష్టం, ఆస్తినష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాల్లో ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమమైనప్పటికీ, పూర్తి స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. విపత్తుల సమయంలో అందుబాటులో ఉన్న వివిధ సమాచార మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్‌వేలు గుండా రాకపోకలను నిషేధించడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల ద్వారా తక్షణ సహాయక చర్యలు, అంబులెన్సులు, లైఫ్ బోట్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను సిద్ధం చేయడం అవసరమని తెలిపారు. ఈ చర్యలను యుద్ధప్రాతిపదికన అమలు చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మాక్ ఎక్సర్‌సైజ్‌ను విజయవంతం చేయాలని సూచించారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారులు, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ హనుమంతరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకులకు స్వాగతం..

## ముస్తాబఅవుతున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు ముమ్మరంగా సాగుతున్న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు





**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21** దాదాపు రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నూతన పాలకులకు స్వాగతం పలకడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు అధికారులు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలి నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఇప్పటివరకు కొనసాగిన అధికారుల పాలనకు స్వస్తి పలికి నేటి నుండి ప్రజాపాలన ప్రారంభం కానుంది. నార్కట్పల్లి మండల వ్యాప్తం గా 29 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామపంచాయతీ భవనాలను శుభ్రపరిచి రంగులు వేయించి నూతన ఫర్నిచర్ ను కూడా ఏర్పాటు చేయించి చూడముచ్చటగా తీర్చిదిద్ది పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి సిద్ధం చేశారు. దీంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. తమ గ్రామ సమస్యలు తీర్చడానికి పాలకమండలి ఏర్పాటవుతున్న సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు ఇప్పటివరకు అధికారులే వ్యవస్థకు సంబంధించిన బాధ్యతలతో పాటు ప్రజాపాలన బాధ్యతలు కూడా నిర్వహించారు. ఇప్పటినుండి ప్రజలు ఎన్నుకున్న నాయకుల పర్యవేక్షణలో పరిపాలన వ్యవహారాలు కొనసాగుతాయి. ఇప్పటినుండి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు గ్రామాలలో అత్యధిక స్థాయిలో యువ నాయకులు సర్పంచి మరియు వార్డు సభ్యులుగా పోటీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అమలు అవుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొనియువత భవిష్యత్తును గుర్తుంచుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు గ్రామాలను పాలించిన వారంతా సీనియర్ నాయకులు కానీ ఈసారి చాలావరకు యువ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందున వారు గ్రామాల అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని పలువురు నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువనాయకుడు అయినందుకు ఇప్పుడు కూడా మొత్తం గ్రామాలలో యువత సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ఇప్పటినుంచైనా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అందరూ ఆశీర్వదించండి: రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెర్రీ పోతులఖి భరత్ ఖికుమార్ గౌడ్ ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా నేడు ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా గ్రామ ప్రజలందరూ, పార్టీలకతీతంగా నాయకులందరూ గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ రాగద్వేషాలను విడనాడి కార్యక్రమానికి విచ్చేసి తమను ఆశీర్వదించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తమకు సహకరించాలని, అందరి సూచనలను పాటిస్తామని అన్నారు.

# కమ్యూనిస్టు సిద్ధాంతానికి అంకితమైన దుర్గయ్యకు నివాళులు



**చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**
తను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసి నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తగా ఎదిగిన వ్యక్తి మాదగోని దుర్గయ్య అని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తెలిపారు. చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు మాదగోని దుర్గయ్య ఇటీవల మృతి చెందగా, ఆదివారం ఆయన నివాసంలో నిర్వహించిన సంతాప సభకు చెరుపల్లి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరై దుర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో మాట్లాడుతూ సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా, పాల సంఘం సొసైటీ చైర్మన్‌గా, పేదల ఇండ్ల స్థలాల కోసం చేసిన భూ పోరాటంలో దుర్గయ్య సేవలు మరువలేనివని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో ఆయన తండ్రి లింగయ్య చిన్నకాపర్తి గ్రామానికి చెందిన పాశం పుల్లారెడ్డి హత్య కేసులో జైలు జీవితం గడిపారని కొనియాడారు. అలాగే, వారి సోదరుడు మాదగోని భిక్షపతి ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, లడే రాములు, కట్ట వెంకటేశం, పామనుగుళ్ళ ధశరథ, వివిధ పార్టీ నాయకులు వడ్డెపల్లి లక్ష్మిపతి, పజ్జూరి అజయ్ రెడ్డి, జనగాం అంజయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుండే భగవద్గీత అలవర్చుకోవాలి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21** నేటి సమాజంలో పెరుగుతున్న అభద్రతా భావాలు, అశాంతియుత వాతావరణం తొలిగి అందరిలో ఆధ్యాత్మిక చింతన, సమ సమాజ నిర్మాణ భావన కలిగించే విధంగా ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే పిల్లలకు భగవద్గీత యొక్క పారాయణ, సారాంశాన్ని తెలిసేలా కృషి చేయాలని మండలంలోని జువ్వి గూడెం గ్రామం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అర్చకులు అందోజు నరసింహాచార్యులు అన్నారు. రాబోయే తరం మంచి అలవాట్లను అలవర్చుకోవాలనే సత్సంకల్పంతో తాను ప్రతి ఆదివారం నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో ఉదయం 10 నుండి 11:30 వరకు శ్రీమద్భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించి వారి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి నాంది పలకాలని ఆయన కోరారు. విజ్ఞానంతో పాటు మానవత్వం కూడా పిల్లల్లో అలవర్చడానికి శ్రీమద్ భగవద్గీత ఎంతగానో దోహదపడుతుంది కాబట్టి తల్లిదండ్రులు ఈ విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.

# భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21**
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా నార్కట్పల్లిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులపై చేసే మారణ హోమాలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. బంగ్లాదేశ్ జెండాని చెప్పుతో కొట్టి కాళ్లతో తొక్కుతూ నిరసన తెలియజేయడం జరిగింది. మనం ఇలాగే మోనంగా ఉంటే రేపు కచ్చితంగా మీ వంతు వస్తుంది, మతోన్మాదానికి దేశ సరిహద్దులు లేవు, ఈరోజు మీ మోనమే, రేపు వారికి బలం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్, 1వవార్డు సభ్యుడు వడ్డేగోని రామలింగం, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, పాలకూరి రమేష్, కొప్పు శ్రీకాంత్, కొత్త మహేష్, పామన గుండ్ల శివ, పల్లెర్ల నాగరాజు, వాల్మీకి విక్రం, దినేష్, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.






# మేజర్ కాల్వ లో పడి వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త**
ప్రమాదవశాత్తు వజీరా బాద్ మేజర్ కాల్వ లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం వెలుగు లోకి వచ్చింది. కుటుంబ సభ్యులు మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... మిర్యాలగూడ మండలం జంకు తండాకి చెందిన అన్నపూరి జానయ్య (58) ఈ నెల 14న ఇంటి నుంచి వెళ్లగా నల్గొండ లో ఉన్న కూతుళ్ళ వద్దకు వెళ్లి ఉంటాడని భార్య లక్ష్మమ్మ భావించి ఆరా తీయలేదు. తమ కూతుళ్ళను అడగ్గా తమ వద్దకు రాలేదని చెప్పగా, జానయ్య కోసం వెతుకుతుండగా అదే గ్రామానికి చెందిన మడపు రమణ ఇచ్చిన సమాచారం మేరకు జానయ్య ప్రమాద వశాత్తు వజీరా బాద్ మేజర్ కాల్వ లో పడినట్లు తెలిసింది. కాల్వ లో వెతకగా ఆదివారం జానయ్య మృతదేహం లభించింది. అతని మృతి పై ఎటువంటి అనుమానం లేదన్న భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య పేర్కొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత

## రూ.35వేలు నగదు, 50 కిలోల బియ్యం అందజేసిన మిత్రులు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో తోటి స్నేహితులు కలతకు గురయ్యారు. శోకసంద్రంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గుంటోజు రామాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు స్నేహితులు ఆదివారం ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న రామాచారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా రూ.35 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని మిత్రులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నూతి శ్రీను, వెంకటేశం, ధనంజయ, శ్రీను, స్వామి, సుధాకర్, సతీష్, హరికృష్ణ, రవి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన పంబ ఆరట్టు ఉత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని శబరి నగర్‌లోశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం రోజున పంబ ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో, బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ కరకమలములచే, ఆయన తనయుడు చందు స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా సాగింది. ఉదయం ఆలయంలో గణపతి హోమం, నవాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూలవిరాట్ శ్రీ అయ్యప్ప స్వామికి ఆవు పాలు, ఆవు నెయ్యి, తేనె, పెరుగు, పంచామృతాలు, కుంకుమ, పసుపు, విభూది, గంధంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. తరువాత ఆలయం నుండి ఉత్సవ మూర్తి శ్రీ అయ్యప్ప స్వామిని మేళతాళాలు, భాజాభజంత్రీలతో భక్తుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి సూర్యవంశం స్పిన్నింగ్ మిల్ పెద్ద చెరువులో అయ్యప్ప స్వామికి అఖండ నీరాభిషేకం, పంచామృతాభిషేకం దాతల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిండి సత్యం, ట్రెజరర్ శ్యామ్ ఘటాని, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింతా రవి, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, బెలిదే వెంకటేష్, చందా మహేందర్, చీకటిమల్ల రాములు, అల్లే నరేష్, సుధాకర్ స్వామి, బెలిదే గణేష్, పోకల సోమన్న, చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాస్ తదితరులతో పాటు అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, మహిళా భక్తులు పాల్గొన్నారు. సుమారు 500 మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య పంబ ఆరట్టు ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసింది.



# రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు



**చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 21:**

కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీ కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదని ఉద్యమ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకుల సమావేశంలో పాల్గొన్నారు. ్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కర్ల రాజేష్ మాతృమూర్తి కర్ల లలితమ్మ కు అండగా ఉంటూ చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ, ఈ మృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని ఎమ్మార్పీఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెంటనే సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని లేనియెడల మా యొక్క పోరాటాన్ని పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ యొక్క పోరాటాలను నిరసన రూపాలలో దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలచంద్రుడు మాదిగ, అరుణ్ మాదిగ, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్వరరావు కొమ్మురామయ్య, సాంబయ్య, చింత్రియాల కిషోర్, నాగరాజు, వీరబాబు, తిరుమలి తదితరులు పాల్గొన్నారు..




## యూరియా కై ఆన్లైన్ బుకింగ్

**నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

యాసంగి సీజన్లో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడకుండా ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం నేటి నుంచి అమల్లోకి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. యూరియా ఏ విధంగా యాప్ లో బుక్ చేసుకోవాలో రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చారు. యాప్ ఓపెన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకం నంబర్ భూమిలేని కౌలు రైతులయితే ఆధార్ నెంబర్ సహాయంతో లాగిన్ కావాలి. అందులో నమోదు చేసే సెల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. దాని సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకుని పంటల వివరాలు నమోదు చేయాలి. సాగు భూమిని బట్టి ఎన్ని బస్తాల యూరియా రైతుకు ఇవ్వాలో యాప్ సూచిస్తుంది. 15 రోజుల విరామంతో ఎకరం వరకు ఒకసారి ఒకటి నుంచి ఇది ఎకరాల వరకు రెండుసార్లు బుక్ చేసుకోవచ్చు. ఐదు నుంచి 20 ఎకరాల వరకు మూడుసార్లు 20 ఎకరాల పైన ఉంటే నాలుగు సార్లు బుక్ చేసుకోవాలి. వరి ఎకరానికి మూడు బస్తాలు మొక్కజొన్న ఎకరానికి నాలుగు బస్తాలు మిగతా వాటికి ఎకరాకు రెండు బస్తాల యూరియా అందజేస్తారు. సాగు భూమి ఏ జిల్లాలో ఉందో ఆ జిల్లాలోనే బుక్ చేసుకోవాలి. ఒకసారి యూరియా తీసుకున్న తర్వాత తిరిగి 15 రోజుల వరకు అవకాశం ఉండదు. ఆ తర్వాత మళ్లీ బుక్ చేసుకోవాలి. బుక్ చేసుకున్న తర్వాత 48 గంటల్లోపు యూరియా తీసుకోవాలి. లేని పక్షంలో రైతుల పేర్లు తొలగించబడుతాయి. తిరిగి బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు యాప్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గత వానాకాలం రైతులు యూరియా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి క్యూలో నిలబడి ఒక బస్తాతో సరిపెట్టుకున్నారు. ఈ యాసంగిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## ఎస్సై సురేందర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి



**చిలుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవా**

రాజేష్ లాకప్ డెత్ కేసు లో ప్రధాన నిందితుడైన చిలుకూరు ఎస్ ఐ సురేందర్ రెడ్డి మీద శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సై రెడ్డి కావడంతో ఎమ్మెల్యే అతనిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కర్ల రాజేష్ పై చిత్రహింసలకు గురిచేసిన పోలీస్ అందరి మీద ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు మల్లెపువ్వు సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హుజూర్నగర్ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు సిద్దెల శ్రీను, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు కందుకూరి కృష్ణమూర్తి, అమరారపు వెంకట్, ముదిగొండ యశ్వ త్, వడ్డేపల్లి సిద్దు, చందు తదితరులు పాల్గొన్నారు.

## లియాఫీ పోరాట ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు.



**కోదాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం భారతదేశ భీమా రంగంలో ప్రస్తుతం ఉన్న విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఏజెంట్ల అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భీమా రంగంలోకి విదేశీ సంస్థలు రావడం మూలాన దేశ సంపద విదేశాలు కొల్లగొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నిర్ణయంతో దేశీయ బీమా సంస్థలు దెబ్బ తినడమే కాకుండా సామాన్య ప్రజలు పొదుపు మొత్తాలకు రక్షణ కరువు అవుతుందన్నారు. అదేవిధంగా తమ అసోసియేషన్ లియాఫీ ఆధ్వర్యంలో హక్కులను కాపాడుకునేందుకు ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. పలుమార్లు జిఎస్టి రద్దుకే ఢిల్లీలో ధర్నాలు చేశామని, తమ అసోసియేషన్ లియాఫీ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ పై జీఎస్టీ రద్దు చేసిందన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. సంఘంగా కలిసి పోరాటం చేస్తేనే హక్కులను సాధించుకుంటామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులుగా కంజుల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మల్లేష్, కోశాధికారిగా పసుపులేటి చిన్న వీరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోనల్ కోశాధికారి బుడిగ వెంకటయ్య, జోనల్ జాయింట్ సెక్రటరీ కొప్పోజు సూర్యనారాయణ, సౌత్ సెంట్రల్ జోన్ మెంబర్ కాంతారావు డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, ప్రధాన కార్యదర్శి దొంతినేని సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి కోదాడ గౌరవ సలహాదారులు పోతుగంటి వెంకటాద్రి, మధుర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు

**నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

:నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాలు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. ఈ మేరకు మండలంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. 16 గ్రామ పంచాయతీలలో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారోత్స వం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తారు. గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకర్షణీయంగా తయారు చేశారు. రంగులు వేసి ప్రమాణస్వీకారోత్స వానికి ముస్తాబు చేశారు. మండలంలో 16 మంది సర్పంచులు 148 మంది వార్డు సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ఉద్యోగాలు సాధించిన వారికి ఘన సన్మానం



**మునగాల ,డిసెంబరు 21, ప్రభాతవార్త :**

శాఖ గ్రంథాలయము మునగాల లో పోటీ పరీక్షలకు చదువు కొని ఉద్యోగాలు సాధించిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాల ఇంచార్జ్ అనంతుల శ్రీను మాట్లాడుతూ శాఖా గ్రంథాలయంలో గత కొద్ది నెలలు గా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠకులు బేతవోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ లక్ష్మీనారాయణ గత మూడు రోజుల క్రితం వెలువడిన గ్రూప్ శ్రీ లో సీనియర్ అకౌంటెంట్గా ఆర్థిక శాఖలో అకౌంట్స్ ట్రెజరీ సెక్షన్లో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన కాకునూరి గోపాల్ రెడ్డి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ అడ్మిషన్ సాధించడం పట్ల ఇరువురిని సన్మానించామన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ శాఖా గ్రంథాలయం మునగాల దాతల సహకారంతో పోటీ పరీక్షలు సంబంధించినటువంటి పుస్తకములు అందించటం తో ఈ విజయాన్ని సాధించినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గ్రంథాలయ అధికారి లలితాదేవి , పాఠకులు ఉపేందర్, నాగరాజు, పవన్, షరీఫ్ ,సాయి రెడ్డి ,లింగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డీజే లకు అనుమతి లేదు

**నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

సుప్రీం కోర్ట్ గైడెన్స్ ప్రకారం మండలంలో డీజేలకు అనుమతి లేదని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. డీజే వాహనాలు డీజే పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు విషయాన్ని గమనించాలని అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.

# గట్టుప్పల్ మండలం టౌన్ సర్పంచ్ని కలిసిన బీజేపీ నాయకులు

**మర్రిగూడ(గట్టుప్పల్)డిసెంబర్ 21ప్రభాతవా**



గట్టుప్పల్ మండలం టౌన్ సర్పంచ్గా గెలుపొందిన నామని జగన్నాథంని అంతంపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరమల్ల రాజ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో ఎన్నికైన నామని జగన్నాథం నాయకత్వంలో గట్టుప్పల్ టౌన్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సర్పంచ్ స్పందిస్తూ, అన్ని వర్గాల సహకారంతో టౌన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతంపేట బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 ఉద్యోగం సాధించిన గుర్రంపోడు వాసి మహేష్.

గుర్రంపోడు:డిసెంబర్ 21, ప్రభాతవార్త:



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఇటికాల మహేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో హైదరాబాదు నాంపల్లిలోని మైనారిటీ సంక్షేమ శాఖలో రాష్ట్రస్థాయి ఉద్యోగాన్ని సాధించాడు. చిన్నప్పటి నుండి కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ప్రతి విషయాన్ని కూలంకషంగా విశ్లేషించే గుణం కలిగిన ఇటికాల మహేష్ గుర్రంపోడు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్లో పదవ తరగతి, నల్లగొండ విద్యాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, హైదరాబాదు నిజాం కళాశాలలో డిగ్రీ, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెస్సీ చదివి మొక్కవోని అకుంఠిత దీక్షతో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమై మొత్తం మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో హైదరాబాదు నాంపల్లి లోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు. గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఇటికాల మహేష్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తన తల్లి ఎంతో కష్టపడి ప్రతిరోజు వ్యవసాయ పనులకు కూలికి వెళ్లి తన కుమారుడు ఏదో ఒకరోజు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి సమాజంలో గొప్ప స్థానంలో నిలవాలనే పట్టుదలతో మహేష్ ను హైదరాబాదులో ఉంచి ప్రతినెల ఖర్చులకోసం తాను కూలి పనులు చేసి కష్టపడ్డ డబ్బులను మహేష్ కు పంపించి కుమారుడిని చదివించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఇటికాల మహేష్ మాట్లాడుతూ.. తాను ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం వెనక తన విజయం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన తన తల్లికి అదేవిధంగా ప్రాథమిక స్థాయి మరియు హై స్కూల్ స్థాయిలో తనకు చక్కటి బోధనలు చేసి ప్రోత్సాహాన్ని అందజేసిన గుర్రంపోడు విజ్ఞాన్ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తాను ఇంతటి ఘన విజయాన్ని సాధించడం వెనుక దాగి ఉన్న తన గురువుల సృజనాత్మకతను, బోధనా కౌశల్యాన్ని మహేష్ కొనియాడారు. మొక్కవోని పట్టుదలతో దీక్షగా చదివి గ్రూప్3 లో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన ఇటికాల మహేష్ ను గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన బంధువులు, గురువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## మెగా మహిళా ఉచిత వైద్య శిబిరం.



గుర్రంపోడు:డిసెంబర్ 21, ప్రభాత వార్త:

గుర్రంపోడు మండలానికి చెందిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు చింతరెడ్డి కృష్ణారెడ్డి, జయలక్ష్మి, ప్రవీణ్ రెడ్డి, ప్రశాంతి ల ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మండలంలోని మహిళలు భారీగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాల ప్రముఖ వైద్యులు సుమారు 500 మంది మహిళలకు థైరాయిడ్, గర్భకోశ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన మహిళలు మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, మెడికల్ అసిస్టెంట్లు, తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు, మండలంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహ త్య

కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

వ్యవసాయ పెట్టుబడుల కోసం చేసిన రుణాలు అధికం కావడంతో రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భల్లునగర్ తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు నంద్యా(54) అప్పుల బాధలతో శుక్రవారం పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని అప్పులు తీర్చలేని స్థితిలో మనోవేదనకు గురై నంద్యా పురుగుల మందు సేవించారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 21

వైఎస్సార్‌సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలో ఆదివారం ఆయన అభిమానులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో యాళ్ల విజయ్, పుల్లారావు, బద్రి, చందులాల్, శివ, రమణ, వెంకటేష్, సురేష్, రాయపూడివిజయ్, రాహుల్ నాని, శివ నాయక్, కార్తీక్, వర్షిత్, రాము, భరత్, విష్ణు, పాల్గొన్నారు

## నేడు నూతన పంచాయతీ పాలకమండళ్ళ పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమం.

త్రిపురారం, డిసెంబర్ 21. ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14న నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన పంచాయతీల పాలకమండళ్ళ పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమం ఈనెల 22న ఉదయం 10:30 గంటలకు ఆయా గ్రామపంచాయతీలలో నిర్వహించనున్న ట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఆదివారం ఆమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో జరగనున్న ఈ కార్యక్రమ నిర్వహణకు గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక అధికారులను నియమించినందున వారి ఆధ్వర్యంలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పదవి బాధ్యతలు చేపట్టే ప్రధాన ఎజెండాతో నిర్వహించే ఈ మొదటి సమావేశానికి అవసరమైన ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

## కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేత



గుర్రంపోడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

తురక కాశ సంక్షేమ సంఘం సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకోరావాలని రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ గారి ఆదేశాల అనుసారం గుర్రంపోడు మండలం కాచారం గ్రామానికి చెందిన తురక కాశ సంక్షేమ సంఘం ప్రతినిధులుడీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారాధన్ మహారాజ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. 45 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడంతోపాటు కార్మిక బంధు పథకం క్రింద 10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుర్కకాశ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు చేసే పోరాటంలో పోరాటంలో ముందుంటానని విశారదన్ మహరాజ్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సుభాన్, గోరెమియా, జానిమియా, లతీఫ్, నబి, షబ్బీర్ జావీద్, అలిమోద్దీన్, యాదగిరి సైదులు, సైదులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్‌కు సన్మానం



తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురంకు చెందిన నూతన సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరిను కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభతో పాటు ర్యాలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా నాయకులు వారిని సన్మానించారు.




## వెంకటేష్ భౌతిక దేహానికి నివాళులర్పించిన బుసిరెడ్డి



పెద్దవూర డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈద వెంకటేష్ ముదిరాజ్ ఇటీవల రోడ్ యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు శుక్రవారం మరణించడం జరిగింది. కర్నాటి వినోద్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న శుక్రవారం హైదరాబాద్లో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంటు హాస్పిటల్ కి తరలించారు. శనివారం సాయంత్రం వారి స్వగృహం పెద్దవూరకి మృతదేహాన్ని తీసుకువచ్చారు. ఈద వెంకటేష్ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలతో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న నివాళులర్పించారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు అనంతరం భోజనాలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న భోజనాలు సమర్పించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, , అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర యూత్ కర్నాటి వినోద్ రెడ్డి, వార్డు మెంబర్ ఉదయ్, ఐతగోని వెంకటయ్య, ఆరెగంటి రమేష్, కోడుమూరు వెంకటరెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి, నితిన్ మరియు పెద్దవూర యూత్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



త్రిపురారం, డిసెంబర్ 21. ప్రభాతవార్త:

పశు సంపదను వ్యాధుల బారి నుంచి కాపాడేందుకు ముందస్తుగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి చండూరి నాగేంద్ర అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పశు వైద్యశాలలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని పశువర్ధక శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ శర్మ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులలో సీజనల్ గా వచ్చే వ్యాధుల నివారణతో పాటు నల్ల, తెల్లజాతి పశువులలో తరచూ సోకే వివిధ వ్యాధుల నివారణకు ముందస్తు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో 50 గేదెలకు వైద్యాన్ని అందించడంతోపాటు 20 గేదెలకు నట్టల నివారణ మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంచనపల్లి పశువైద్యాధికారి డాక్టర్ సంకల మద్ది శశికళ, పశు వైద్యులు డాక్టర్ భార్గవ్, సాయికుమార్, వి ఎల్ ఓ సి. హెచ్ యాదయ్య, సిబ్బంది అసిమ్, రామకోటి, సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు అశోక్, సైదులు, పశుమిత్ర రేణుక తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం న్యాయమూర్తి చొరవతో 12 ఏళ్ల సుదీర్ఘ వైరానికి స్వస్తి

హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్21, ప్రభాతవార్త:

గత 12 ఏళ్లుగా రెండు వర్గాల మధ్య నడుస్తున్న వైరం న్యాయమూర్తి చొరవతో ఇరువర్గాలు రాజీ కి ఒప్పుకోవటంతో వారికి స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడ్డాయి . వివరాల్లోకి వెళితే ఆదివారం హుజూర్ నగర్ కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ జరిగింది . ఈ లోక్ అదాలత్ లో సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల రాజీ పై దృష్టిపెట్టిన జడ్జిలు వాటి పరిష్కారం కోసం కృషి చేశారు . మఠంపల్లి మండలంలోని లాలితండాకు చెందిన బానోతు శ్రీను, బానోతు బాలు రెండు వర్గాలుగా ఏర్పడి గత 12 సంవత్సరాల నుండి వివిధ కారణాలతో ఆరోపణలు చేస్తూ ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకొన్నారు . ఇరు వర్గాలపై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో 8 కేసులు నమోదయి ప్రస్తుతం



హుజూర్ నగర్ కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. ఇరు వర్గాలు తమ న్యాయవాదులతో కేసుల కు వాయిదాలకు తిరుగుతున్నారు . లోక్ అదాలత్ లో స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా చొరవ చూపి ఇరుపక్షాల న్యాయవాదులను పిలిపించి ఇరుపక్షాలపై ఉన్న కేసులను రాజీ అయ్యేవిధంగా మాట్లాడాలని సూచించారు . ఇరుపక్షాల న్యాయవాదులు వారి వారి కక్షిదారులతో మాట్లాడి ఇరు పక్షాలను రాజీకి ఒప్పించారు. ఇరుపక్షాలు రాజీకి అంగీకరించి ఒకరితో ఒకరు స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించడానికి అంగీకరించారు. దాంతో ఇరు వర్గాలపై ఉన్న కేసులను కొట్టివేస్తూ న్యాయమూర్తి ఆయేషా సరీనా తీర్పులు వెలువరించారు. తమ మధ్య రాజీ కుదర్చటానికి చొరవ చూపిన న్యాయమూర్తికి ఇరుపక్షాలు ధన్యవాదాలు తెలిపారు. కాగా ఈ లోక్ అదాలత్ లో 360 క్రిమినల్ కేసులు 05 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. వివిధ కేసులలో కక్షిదారులు తమ తమ నేరాలను న్యాయమూర్తుల ఎదుట అంగీకరించడంతో 2,70, 800 రూపాయలను న్యాయమూర్తులు వారికి జరిమానా గా విధించారు. జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయవలసిందిగా వారు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాద బాధితుల కు రూ 29 లక్షలు పరిహారంగా , ప్రామిసరీ నోటు బాకీలు రూ 4 లక్షలు , బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు రూ 14,28,913 , ఈ లోక్ అదాలత్ లో మొత్తం రూ 49,99,713 వసూలు అయినట్లు తెలిపారు .

# 1969 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్21, ప్రభాతవార్త:

హుజూర్ నగర్ పట్టణం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1969 లో నాడు ఎస్ ఎస్ సి విద్యను అభ్యసించిన మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీ య సమ్మేళనం ఆదివారం వారి కుటుంబ సభ్యులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విశ్రాంతి అధ్యాపకుడు అర్వపల్లి రంగా రావు సమక్షంలో 1969 బ్యాచ్ విద్యార్థులు అందరు కలిసి అయనను సన్మానం చేసి నాటి అనుభవా లు అప్పటి ఉపాధ్యా యుల సేవలను, పాఠాలను, వారితో గడిపిన సందర్భాలను పరస్పరం చెప్పుకొని సంతోష పడ్డారు. గత 56 సంవత్సరాల కింద ఇదే పాఠశాలలో విద్యార్థు లుగా నేడు సమాజంలో వివిధ రంగాల్లో ప్రముఖులుగా నిలబడి న వారిని రిటైర్డ్ హిస్టరీ లెక్చరర్ అర్వపల్లి రంగారావు ఆత్మీయం గా పలకరించి



ఎంతగానో సంతో షించారు. ఈ కార్యక్రమంలో ముదుంబ జగన్నాథచార్యులు, వర్ర వెంకట్ రెడ్డి మాసం సత్యనా రాయణ, కోట హరిప్రసాద్, కే నాగేశ్వరావు, వీర్లపల్లి రామారా వు ఒరుగంటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

### 74 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

మర్రిగూడ, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచి, నిజమైన స్నేహబంధానికి అర్థం చెప్పారు యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు. మర్రిగూడ మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ నవంబర్ 8న రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ గ్రామంలో తాను



నూతనంగా నిర్మిస్తున్న ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై మృతి చెందారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషాద ఘటనతో చలించిపోయిన వెంకటేష్‌తో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి 74,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అజిలాపురం గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. స్నేహాన్ని, ఆయనతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మిత్రులు కన్నీటి పర్యంతమయ్యారు. వెంకటేష్ కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల కృష్ణయ్య, రొక్కం మసూదన్ రెడ్డి, వెంకట్ బాబు, పాండురంగారెడ్డి, సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను, నారోజు రామాచారి, రమేష్, శ్రీను, కొండల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# యరగండ్లపల్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం

### ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హామీ అమలు

మర్రిగూడ డిసెంబర్ 21 ప్రభాతవా

యర్రగండ్లపల్లి గ్రామంలో ప్రజలు తాగునీటి అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మార్నింగ్ వాక్ సందర్భంగా తెలుసుకున్నారు. ప్రజల సమస్యను వెంటనే స్పందించిన ఆయన, గత నెలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ ప్రజల కోసం నూతన బోరుతో పాటు గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా 80 కేవీ త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామపంచాయతీ బోర్లకు ప్రత్యేకంగా మంజూరు చేశారు. ఈ మంజూరైన నూతన బోరు మరియు ట్రాన్స్‌ఫార్మర్‌ను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాసు,



యరగండ్లపల్లి కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ సర్పంచ్ పులిమామిడి నర్సింహా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని, గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.




# పెట్రోల్ బంకుల్లో మెడికల్ కిట్ ఉండాలి...

చండూరు, 21డిసెంబర్,ప్రభాతవార్త:



పెట్రోల్ బంకుల్లో మెడికల్‌కిట్ ఉండాలని పౌర సరఫరాలశాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులను సేవాభావం తో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత,పరిమాణం అంశాలు ఎంత కీలకమో ప్రథమ చికిత్సకు అవసరం అయ్యే మెడికల్‌కిట్లు కూడా పెట్రోల్‌బంకుల్లో ఉండాలని స్పష్టం చేశారు. సేవల్లో అలసత్వం,నిరక్ష్యం ఏమాత్రం పనికిరావని అన్నారు.

# కరెంటు బకాయిలు చెల్లించిన వారికి టపారియా టెస్టర్ బహుమతి ఆఫర్



చండూరు, 21డిసెంబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల విద్యుత్ వినియోగదారుల సంబంధించి ఇంటి బకాయి బిల్లులకు,దుకాణాల బకాయి బిల్లులకు వినూత్న ఆఫర్‌ను చండూరుటౌన్ లైన్ మెన్ యం.డి.షరీఫ్ పాష ప్రకటించారు. ఈ సంవత్సరం డిసెంబర్ నెలవరకుఉన్న గృహ ,వాణిజ్య కరెంటు బకాయిబిల్లులు పూర్తిగా చెల్లిస్తే విద్యుత్ వినియోగదారుల అవసరం నిమిత్తం వారికి ఒరిజినల్ టపారియా టెస్టర్ బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఈ అవకాశం డిసెంబర్ 30వ తేదీ వరకే ఉంటుందని,విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి బహుమతి ఆఫర్‌ను ప్రకటించినందుకు వినియోగదారులు ఆయనను ప్రశంసించారు. ప్రతి నెల గృహ, వాణిజ్యసంస్థలు గడువు తేది లోపల కరెంటు బిల్లులు చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము విధించి ఎలాంటి సమాచారం లేకుండానే విద్యుత్ కనెక్షన్ తొలగించబడుతుందని తెలిపారు.

# అన్నారుగూడెంలో విజయోత్సవ సభ తరలివచ్చిన కార్యకర్తలు

తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అన్నారుగూడెం గ్రామంలో గెలిచిన పాలకవర్గాన్ని అభినందించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమాన్ని మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఏర్పాటు చేయగా తల్లాడ, అన్నారుగూడెం, బాలపేట సర్పంచ్‌లతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఒక విధంగా రాబోయే ఎంపిటిసిల ఎన్నికలకు బలప్రదర్శనగానే సమీకరణ కార్యక్రమం రూపొందించడం జరిగిందని ఓ నాయకుడు ప్రభాతవార్తతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గొడ్ల ప్రభాకరరావు, పెరిక నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, దొడ్డా చిన్న శ్రీను, మారెళ్ళ దేవేందర్, దొడ్డా ఇందిర, ముచ్చింతల వెంకటి,పొన్నం కృష్ణయ్య, ఆపద వెంకట రామారావు, గోవిందు శ్రీనివాసరావు, రామనాథం, గొడ్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఏఐ రంగంలో గుర్తుంపు

**నార్కట్‌పల్లి మండల వాసి ప్రతి భ**
**ప్రతిష్టాత్మక మర్కాం గోల్డ్ అవార్డులు సొంతం**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21** రోజు రోజుకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటున్న కృత్రిమ మేధా ఏ ఐ రంగంలో అంతర్జాతీయ గుర్తింపు పొంది మార్గం గోల్డ్ అవార్డులు పొందిన ఘనత నార్కట్పల్లి మండల వాసికి దక్కింది. నల్లగొండ జిల్లా,నార్కట్‌పల్లి మండలం, మాధ యడవెల్లి గ్రామానికి చెందిన కందకట్ల జయచందర్ రెడ్డి కృత్రిమ మేధ (ఏ ఐ) రంగంలో అంతర్జాతీయ గుర్తింపు సాధించారు. ప్రస్తుతం అమెరికాలోని ఫోర్డ్ మోటార్ క్రెడిట్ కంపెనీ లో సీనియర్ ఎంఎల్ ఆప్స్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఆయన, సాంకేతిక రంగంలో చేసిన కృషికి గాను ఇటీవల నాలుగు ప్రతిష్టాత్మక ఖీమార్కామ్ గోల్డ్ అవార్డులు,డావీ సిల్వర్ అవార్డ్ అందు కున్నారు. కందకట్ల యాదవ రెడ్డి కుమారుడైన జయచందర్ రెడ్డి, గ్లోబల్ ఏఐ ఇండస్ట్రీలో నిపుణుడిగా ఎదిగి నల్గొండ జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు. అమెరికాలో ఫార్చ్యూన్ 100 కంపెనీల కోసం అధునాతన ప్రాజెక్టులను నిర్వహిస్తున్నప్పటికీ, జయచందర్ తన మూలాలను మర్చిపోలేదు. గ్రామీణ ప్రజలకు ఇంగ్లీష్ వైద్య నివేదికలు అర్థం చేసుకోవడంలో ఉన్న ఇబ్బందులను గమనించి, ఆయన ఖిహెల్త్ నీమ్‌ఖి అనే ఏఐ ప్లాట్‌ఫామ్‌ను రూపొం దించారు. గ్రామీణ ఆరోగ్య రంగంపై ప్రభావం: ఈ ఖిహెల్త్ నీమ్‌ఖి యాప్ సంక్లిష్టమైన వైద్య సమాచారాన్ని తెలుగు వంటి ప్రాంతీయ భాషల్లోకి అనువదించి, సామాన్యులకు సులభం గా అర్థమయ్యేలా వివరిస్తుంది. ప్రారంభించిన కేవలం 5 నెలల్లోనే ఈ ప్లాట్‌ఫామ్ 1 మిలియన్ (10 లక్షలు) ఈవెంట్లను ప్రాసెస్ చేసింది మరియు 3.53 లక్షల (353) మందికి పైగా దీనిని వీక్షించారు. దీని ద్వారా వేలాది కుటుంబాలు తమ ఆరోగ్యం పట్ల సరైన అవగాహన పొందుతున్నారు. అంతర్జాతీయ గుర్తింపు, గ్లోబల్ అవార్డులు: డిజిటల్ రంగంలో అత్యుత్తమ సేవలకు గాను 4 మార్కామ్ గోల్డ్ అవార్డులు, ఒక డావీ సిల్వర్ అవార్డు జయచందర్ రెడ్డిని వరించాయి. ప్రతిష్టాత్మక ఐ ఈ ఈ ఈ హెచ్ కె ఎన్ సభ్యత్వం: గూగుల్ వ్యవ స్థాపకుడు లారీ పేజ్, నాసా వ్యోమ గాములు వంటి దిగ్గజాలు సభ్యులుగా ఉన్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖిఐఈఈఈ హెచ్‌కేఎన్‌ఖి హానర్ సొసైటీలో జయచందర్ రెడ్డికి సభ్యత్వం లభించింది. ఇది సాంకేతిక రంగంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి మాత్రమే దక్కుతుంది. ఏఐ సిస్టమ్స్ సురక్షితంగా మరియు నిబంధనలకు అనుగుణంగా పనిచేసేలా చూసే ఖిగవర్నెన్స్ ఆప్స్‌ఖి విభాగంలో ఆయన నిపుణుడిగా గుర్తింపు పొందారు. మా ఊరి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తాను జయచందర్ రెడ్డి "నేను ప్రపంచ స్థాయి టెక్నాలజీపై పనిచేస్తున్నప్పటికీ, నా పరిజ్ఞానంతో మన ఊరి సమస్యలను పరిష్కరించాలన్నదే నా లక్ష్యం. వైద్య పరిభాష అర్థంకాక ఇబ్బంది పడేవారి కోసమే ఈ ఖిహెల్త్ నీమ్‌ఖి యాప్ తెచ్చాను. ఈ గుర్తింపు నా తల్లిదండ్రులకు మరియు నన్ను తీర్చిదిద్దిన మాధ యడవెల్లి గ్రామానికి అంకితం." అని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు.




# గున్నాల నాగరాజును సన్మానించిన బిజెపి జాతీయ నేత గోలి మధుసూదన్ రెడ్డి

కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండలం చెర్వుఅన్నారం గ్రామంలో మొట్ట మొదటి సారిగా బిజెపి నుండి వార్డ్ మెంబర్ గా బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు విజయం సాధించిన శుభసందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి కట్టంగూర్ గున్నాల నాగరాజుకి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్ట్ కంచుకోటగా పేరు పొందిన గ్రామంలో మిత్రపక్షల మద్దతుతో బిజెపి నుండి వార్డ్ మెంబర్ గా గెలువడం బిజెపి పార్టీ కీ ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది బిజెపి నె అని గ్రామాలు అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా నాయకులు జిల్లా డాకయ్య, పాధురి వెంకట్ రెడ్డి, కోమటి నర్సింహా, కోమటి భాస్కర్, బత్తిని నాగరాజు, చెరుకు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్

**మండల వ్యవసాయ అధికారి యెడవల్లి గిరి ప్రసాద్**



**కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త,** రైతు మొబైల్ నంబర్ ను ఉపయోగించి రైతు/పౌరులు) యూరియా బుకింగ్ అప్లికేషన్లో సులభంగా లాగిన్ అవ్వవచ్చునని కట్టంగూర్ మండల వ్యవసాయ అధికారి యెడవల్లి గిరి ప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకు ఎవరైనా తనిఖీ చేయవచ్చునని, యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు, నాన్ పట్టా/ఎన్డీఎస్ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులని తెలిపారు. తమ గుర్తింపును నిర్ధారించడానికి, బుకింగ్ ను సురక్షితం చేయడానికి, పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్కు ఒక వన్‌టైమ్ పాస్వర్డ్ ఓటిపి పంపబడు తుందన్నారు. రిటైలర్లు నివేదించిన రియల్ టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. తమ బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తర్వాత, మీ రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించ బడుతుందన్నారు. తమ మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయం చాలకంగా నిర్ణయించబడుతుందని వివరించారు. పంపిణీని సమర్ధవంతంగా నిర్వహించడానికి, మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజించబడ్డాయని, జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా (ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం) నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం రైతులకు ఉందన్నారు. రైతులు తమ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు (ఉదాహరణకు, 1 ఎకరానికి 3 బ్యాగులు కేటాయించినట్ల యితే, మీరు మూడు వేర్వేరు రిటైలర్ల నుండి 3 బ్యాగులు కొనుగోలు చేయవచ్చు). సాగు ట్యాబ్లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు లేదన్నారు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్గా ఉంటుందని, ఆ తర్వాత, ఉపయోగించకపోతే స్టాక్ను తిరిగి సిస్టమ్ లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి యెడవల్లి గిరి ప్రసాద్ రైతులకు సూచించారు.

# జగద్గురు శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి మహా అన్న ప్రసాదం

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21



నార్కట్ పల్లి మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో అమావాస్య రోజును పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ఆ స్వామివారి మహా నైవేద్యం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి అన్న ప్రసాదం కార్యాలయం నిర్మాణ దాతలు, ప్రారంభకులు గడగోజు యాదమ్మ శంకరయ్య. పూజా కార్యక్రమాల అనంతరం నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నూతనవ ఎన్నికైన జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్ కు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వ్యవ స్థాపకులు పెండోట సోము, చైర్మన్ చోల్లేటి బ్రహ్మాచారి,వైస్ చైర్మన్ రమేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాంగ కర్త, వాస్తు జ్యోతిష్యులు, జ్యోతిష్యులు తాండూరి దత్తాత్రేయ, ఆచార్యులు నాగార్జున, సత్యనారాయణ చార్యులు,దేవస్థానం అర్చకులు ఉత్తరపల్లి అనంత చార్యులుచే వేద ఆశీర్వాదం కార్యక్రమం వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు ఉండాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి అన్నప్రసాదం కార్యక్రమం ఫౌండర్ గడగోజు సత్యనారాయణ చారి కోరారు. కార్యక్రమంలో సామ కొండల్ రెడ్డి, శ్రీనివాస్, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ లో గ్రూపు3 ఉద్యోగానికి ఇద్దరు ఎంపిక

కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త,





తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గురువారం విడుదల చేసిన గ్రూపు3 ఫలితాల్లో కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు వివిధ భాగాల్లో ఎంపికయ్యారు. మేదర సంఘం జిల్లా నాయకులు నోముల వెంకటేశ్వర్లు, వరలక్ష్మి దంపతుల కుమారుడు నోముల ఉపేందర్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్(సాధారణ పరిపాలన శాఖ) జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. హాల్ టికెట్ నెంబర్ 2296415521, 450 మార్కులకు గాను 290 మార్కులు సాధించాడు. నోముల ఉపేందర్ ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ జిల్లాలో జౌళిశాఖలో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పిల్లి యాదయ్య (రెవెన్యూ శాఖ ఉద్యోగి) కుమారుడు పిల్లి శశిప్రీతమ్ (కమీషనర్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్) విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. హాల్ టికెట్ నెంబర్ 2295819289, 450 మార్కులకు గాను 252.74 మారులు సాధించాడు. ఇరువురు ఉద్యోగాలు పొందటం పట్ల వారి తల్లిదండ్రులు అభినందించారు. తిరువూరు గ్రూప్ త్రీ లో ర్యాంకులు సాధించడంతో కట్టంగూరు మండల కేంద్రంలోని వివిధ వర్గాలకు చెందిన వారు హర్షం వ్యక్తం చేస్తూ వీరిని అభినందిస్తున్నారు.

# తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు బహుమతులు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21** తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యలో చక్కని ప్రగతిని చూపిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి వారికి బహుమతులు అందజేసి మరింత ఆసక్తిని కలిగించేలా ప్రయత్నిస్తున్నామని నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రుల సమక్షంలో ఇటీవల నిర్వహించిన సంగ్రహణాత్మక మూల్యాంకనం సమ్మేటివ్ అసెస్మెంట్ 1 లో ప్రతిభ చూపిన 27 మంది విద్యార్థులకు శ్రీ అరబిందో కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎల్లారెడ్డిగూడెం కరస్పాండెంట్ శ్రీనివాసులు అందించిన ఆర్థిక సహాయంతో బహుమతులను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎంతో మంది దాతలు సహకరిస్తున్నందున తల్లిదండ్రులు తమ తమ పిల్లలను కచ్చితంగా పాఠశాలకు పంపే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతినెల తల్లిదండ్రులు సమావేశాలకు హాజరై పిల్లల ప్రగతిని తెలుసుకుంటున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప సన్నిధానం మహా పడిపూజ

బీబీనగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని వెంకిర్యాల గ్రామ పరిధిలోగల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానం మహా పడిపూజ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వామి పడిపూజ ఆదివారం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి సంకీర్తనలు, భజనలు అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్పస్వామి విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టి వివిధ రకాల పూలతో అలంకరించారు. అయ్యప్ప స్వామి మాలదారుల శరణ ఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, సన్నిధాన స్వాములు, వివిధ గ్రామాల స్వాములు, ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షనర్ నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



పెన్షన్ డే పురస్కరించుకొని ఆదివారం స్థానిక పెన్షనర్ భవనంలో అసోసియేషన్ భవన్లో జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధ్యులు మాట్లాడుతూ పెన్షన్స్ వారి తరపున మాట్లాడతామని వారికి రావాల్సిన వాటిని ఇచ్చే విధంగా తాము కృషి చేస్తామని బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయ రామ్మూర్తి కే లక్ష్మారెడ్డి శివల నరసింహ ఏ వెంకయ్య డి రంగయ్య వేగం మల్లయ్య జిరామిరెడ్డి తవటం బిక్షపతి తాటికొండ సూర్యనారాయణ గోవర్ధన చారి గోదాసు అంజయ్య ఎండి మాసున్నది కొంగర జానయ్య వెంకటేశ్వర్లు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి కేంద్రాలలో పూర్తయిన కొనుగోళ్లు

ఏపీఎం మధుసుదన్

**మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాత వార్త** ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం, రైతులకు కళ్ళల్లోనే కొనుగోళ్ల జరిపి గిట్టుబాటు ధర కల్పించాలనే సదుద్దేశ్యంతో,ఐకేపీకేంద్రాలలో,మహిళా సంఘాల కమిటీల ద్వారా,వాన కాలం పంట కొనుగోలు పూర్తయినట్లు మండల వ్యాప్తంగా చిరుమర్తి, ఆగమోత్కూర్, గారకుంట పాలెం, పాముల పాడు, గురప్ప గూడెం కేంద్రాలలో దాదాపు 95 శాతం పూర్తయినట్లు.రైతుల ఖాతాల్లో నగదు జమ అయినట్లు మాడుగులపల్లి ఏపీఎం మధుసుదన్ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల కమిటీల ద్వారా కొనుగోళ్ళ భాగస్వాములై కొనుగోళ్లను విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఆపదలో మిత్రురాలి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :



కలిసి చదువుకున్న స్నేహితులు మిత్రురాలి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కూరాకుల నిర్మల భర్త లింగస్వామి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమె కుటుంబం తీవ్ర ఆవేదనతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని తెలుసుకున్న వెలిమినేడు గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-2011 విద్యా సంవత్సరంలో నిర్మలతో కలిసి పదో తరగతి చదివిన మిత్రులు మానవీయ స్పందనతో ముందుకొచ్చారు. వారు పరస్పరం నిధులు సేకరించి రూ.58 వేల నగదును ఆదివారం నిర్మలకి అందజేశారు. స్నేహబంధం, సహాను భూతికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, స్నేహితులు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ గుల్లి నరేష్ కి ఘన సన్మానం

కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త,



ఇటీవల మండలంలోని మునుకుంట్ల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మునుకుంట్ల వివేకానంద యూత్ ఉపాధ్యక్షులు గుల్లి నరేష్ ని ఉపసర్పంచ్ కడారి మల్లేష్ ని, 1వ వార్డు సభ్యులు ముడుసు నర్సింహ రామలింగయ్య, 1వ వార్డు కంటెస్టెడ్ ముడుసు అనిత బిక్షపతి, 3వ వార్డు కంటెస్టెడ్ ముడుసు రామకృష్ణను వివేకానంద యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నూకబత్తిన కృష్ణం రాజు, చింతపెల్లి యాదగిరి, ముడుసు బిక్షపతి, కొంపెల్లి రవి, యాపాల సంతోష్ రెడ్డి,ముడుసు రామలింగయ్య, సైదులు, ముడుసు శంకర్, ముడుసు నరసింహ, ముడుసు ఉమాశంకర్, ముడుసు శ్రీశైలం, నూకబత్తిన క్రాంతి, బండ్ల అనిల్, అల్లి సుధాకర్, మద్దెల జలంధర్, కె.అంజమ్మ, ఎల్లమ్మ,లలిత,యాదమ్మ, కనకమ్మ గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా అధ్యక్షులుగా బత్తిని భాస్కర్ గౌడ్




**కట్టంగూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త,** తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో 202528 సంవత్సరానికి గాను నల్గొండ జిల్లా అధ్యక్షులుగా బత్తిని భాస్కర్ గౌడ్, ప్రధాన కార్య దర్శిగా రేణికుంట్ల రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్య క్రమంలో ఎన్నికల పరి శీలకులుగా పులిమామిడి దామోదర్ రెడ్డి, పొనుగోటి రవీందర్, గుర్రం ప్రభాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్, జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, కల్లాల సంతోష్ రెడ్డి, బోలిశెట్టి బిక్షపతి గారు, కట్టెబోయిన శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

చింతపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని దేవరకొండ నియోజకవర్గ నాయకులు పొనగంటి రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ముచ్చర్ల యాదగిరి, కాసరపు శ్రీనివాస్,గోవింద్ యాదగిరి, వందనపు ఆంజనేయులు,జానీ, జావేద్, గజ్జెల మల్లారెడ్డి, మహమ్మద్ జహంగీర్, ఎర్ర జగన్, ఎలిమినేటి నరసింహ, నల్లవెల్లి సదానందం, భోగరాజు మధుసూదన్, కోటేష్, కొప్పుల శ్రీను, , నరేష్, కొప్పుల ఆర్.కె, కొప్పుల శ్రీనాథ్, జాఫర్, ఎర్ర నవీన్, అబ్బాస్, గునుకుల సాయి,లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉరుమడ్లలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఆదివారం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ధ్యాన సాధన కార్యక్రమాలు నిర్వహించారు. మనశ్శాంతి, సుదీర్ఘ విశ్రాంతి, సానుకూల శక్తి కోసం ప్రతిరోజూ కనీసం పది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా కుటుంబం, గ్రామం, ప్రాంతం ప్రశాంతంగా ఉండి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపిన లింగయ్య



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21** తన వ్యక్తిగత సహాయకుడు వర్కల సందీప్ జన్మదిన సంద ర్భంగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం తన నివాసంలో ఆయనను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభా కాంక్షలు తెలిపారు. పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, స్థానిక నాయకులు పసునూరి శ్రీనివాస్, అమరవాది రాములు, దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్,జనిగే నాగరాజు,నడింపల్లి మహేష్, నరేష్,బొబ్బలి శ్రవణ్,మధు, సత్తిరెడ్డి,శివశంకర్ రాగిరి, తదితర స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# విజయవంతమైన జాతీయ లోక్ అదాలత్

### ప్రజల నుంచి విశేష స్పందన



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని అన్ని కోర్టులలో ఆదివారం లోక్ అదాలత్ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి కోర్టు ఆవరణలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవడంతో పాటు శాంతియుత సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని తెలిపారు. చిన్న చిన్న కారణాలతో ఏర్పడిన వివాదాలను పట్టింపులు లేకుండా పరిష్క రించుకొని, ఇరువురు రాజీతో స్నేహ పూర్వకంగా మెలగాలని సూచించారు. భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఒక క్రిమినల్ కేసును రాజీ చేసుకున్న ఉభయ కక్షిదారులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. అలాగే భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న దంపతుల వైవాహిక విడాకుల కేసును లోక్ అదాలత్‌లో ఇరువురు భార్యాభర్తల మధ్య సయోధ్య కుదిర్చి పరిష్కరించారు. అనంతరం కలిసిపోయిన దంపతులకు మిఠాయిలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇరువురు న్యాయమూర్తుల సమక్షంలో దంపతులు పూలదండలు మార్చుకొని ఒకటయ్యారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి మిలింద్ కాంబ్లీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవిలత మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వివిధ క్రిమినల్ కేసుల్లో న్యాయవాదులను నియమించుకునే ఆర్థిక స్థోమత లేని అర్హులైన నిందితుల కోసం లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ అందుబాటులో ఉందని, అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. రాజీ పడిన కక్షిదారులకు ఈ సందర్భంగా అవార్డు పత్రాలను అందజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో 11 సివిల్ కేసులు, 2578 క్రిమినల్ కేసులు, 44 పీఎల్‌సీ కేసులు ,మొత్తం 2655 కేసులు పరిష్కరించబడ్డాయి. అదేవిధంగా వంద రోజుల బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల పిల్లలపై కలిగే ఆరోగ్య సమస్యలు, సమాజంపై పడే దుష్పరిణామాలపై వివరించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు, వాటిపై చట్టపరంగా తీసుకునే చర్యలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు కోరారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ఆయన సంతకం చేశారు. కోర్టు ఆవరణలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, కేసుల పరిష్కారానికి వచ్చిన కక్షిదారులకు తగిన సూచనలు, న్యాయ సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి. స్వాతి, భువనగిరి న్యాయవాదుల సంఘం కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, ప్రభుత్వ గవర్నమెంట్ ప్లీడర్ పైల లింగారెడ్డి, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ భూపాల్ రెడ్డి, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వెంకటేశం, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజశేఖర్, నాగరాజు, సాయి శ్రీనివాస్, సరిత తదితరులు పాల్గొన్నారు.




## రాఘవపూర్ లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**బీబీనగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



మండలంలోని రాఘవాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా గెలిచిన సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ పాలకవర్గ సభ్యుల విజయోత్సవ ర్యాలీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పాల్గొని సర్పంచ్ పాలకవర్గాన్ని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓటు వేసి గెలిపించిన రాఘవాపూర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దటానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి గౌడ్ , న్యాలపట్ల అజయ్ గౌడ్, రత్తని పూర్ణిమ కుమార్ , కొమ్ము మంగమ్మ , మాజీ సర్పంచ్ రత్తని స్వప్న కృష్ణ , మాజీ ఉపసర్పంచ్ అంబటి మంగమ్మ చంద్రయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు , యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులు పాల్పడితే ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ





**యాదాద్రి భువనగిరి : బ్యూరో ప్రభాతవార్త:** పథకాల పేర్లలో నుంచి గాంధీజీ పేరును తొలగించవచ్చు గానీ, భారతదేశ పేద ప్రజల గుండెల్లో మహాత్మా గాంధీజీ ఎప్పటికీ నిలిచే ఉంటారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబంపై కక్షసాధింపు చర్యలకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్పడుతున్నారని ఆయన తీవ్రంగా మండి పడ్డారు. ఆదివారం ఉదయం భువనగిరి జిల్లా కేంద్రం లోని గాంధీ పార్క్ వద్ద, డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ చిత్రపటాలను చేతబట్టి శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. అయితే మోదీ హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకపు మౌలిక ఉద్దేశాన్ని దెబ్బతీసేలా, పేదల ఉపాధిపై ప్రభావం చూపే విధంగా ‘విబీజీ రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఔర్ అజీవిక మిషన్’ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని విమర్శించారు. గతంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధులను 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించేదని, ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని నిర్ణయించడం వల్ల తెలంగాణ రాష్ట్రంపై ఏటా సుమారు వెయ్యి కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. పథకాల పేర్లలో గాంధీజీ పేరును తొలగించినా, దేశ పేద ప్రజల హృదయాల్లో గాంధీజీ ఎప్పటికీ నిలిచే ఉంటారని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను తమ ఆధీనంలోకి తీసుకొని, గాంధీ కుటుంబంపై కక్షసాధింపు రాజకీయాలకు మోదీ, అమిత్ షాలు పాల్పడుతున్నారని బీర్ల అయిలయ్య తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## హరీష్ రావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**రామన్నపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మండలంలోని పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పనకంటి భాస్కరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొనుగోటి కృష్ణారావు, పొనుగోటి లోకేష్ రావు, మాదూరి ప్రభాకర్ రావు, పొనుగోటి లింగారావు, తీగల రమేష్, కమలాకర్ రావు, సురభి వాసుదేవరావు, సురేష్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగిన కుటుంబానికి అండగా రెడ్ క్రాస్ సంస్థ



**మోత్కూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త** మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల రామోజీ సత్యనారాయణ ఇల్లు అగ్ని ప్రమాదం జరిగి కాలి పోవడంతో వారి కుటుంబానికి రెడ్ క్రాస్ సంస్థ అండగా నిలబడింది. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి లక్ష్మి నరసింహా రెడ్డి అగ్రి ప్రమాదం జరిగిన కుటుంబానికి వంట సామాగ్రి, దుప్పట్లు, 25 కేజీల బియ్యం అందజేయగా ఎన్నారై పోచం మధు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, స్వామి రాయుడు, యువజన నాయకులు బీసు మచ్చ గిరి, కళ్లెం నరసయ్య బొల్లు యాదగిరి, సూరి గల శివ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందచేసిన పింగల్ రెడ్డి

**బీబీనగర్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

మండలంలోని రామునిగుండ్ల తండా పరిధి లో గల కోక్యా తండాలో మృతి చెందిన నిరుపేద రైతు జరుపుల బిచ్యా ఆరుగురు కుమార్తెలకు తండ్రి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి మానవతా దృక్పథంతో ఏర్పాటు చేసిన 10,000 ఆర్థిక సహాయాన్ని ఆదివారం రామునిగుండ్ల తండా సర్పంచ్ బానోతు గోపీ నాయక్ అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు ఉమ్లా నాయక్. బానోతు బాలాజీ నాయక్, వార్డు నంబర్ సభ్యులు ధరావత్ రాజు నాయక్, జరుప్ల లింగా నాయక్, బానోతు బుజ్జి నాయక్, భూక్యా సుధాకర్ నాయక్, బానోతు జగ్గు నాయక్, గ్రామస్థులు భీమా నాయక్, సలియా నాయక్, చంద్యా నాయక్,ధన నాయక్ తదితరులు పాల్గొన్నారు



# పెన్షనర్లు సామాజిక బాధ్యత వహించాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




**మిర్యాలగూడ డిసెంబర్ 21 ప్రభాతవార్త** దేశంలో పెన్షన్ పొందుతున్న పదవీ విరమణ చేసిన ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం వారి పెన్షన్ రాకుండా కుట్ర చేస్తుందని దీన్ని సంఘటిత శక్తితో ఎదుర్కో నాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక ఎస్సార్ ఫంక్షన్ లో నల్లగొండ జిల్లా టాప్రా మహాసభలు జరిగాయి. మహాసభల్లో పాల్గొన్న జాతీయ నాయకులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు హాని కలిగించే కేంద్ర ప్రభుత్వం కుట్ర పండుతుందని తెలిపారు. పదవి విరమణ చేసిన ఉద్యోగి కి తప్పనిసరిగా పెన్షన్ అందించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని దాన్ని నేటి ప్రభుత్వం కాల రాసేందుకు ప్రయత్నిస్తుందనారు. 2026 నుండి ఈ మార్పు చేసేందుకు కేంద్రం తన సాయ శక్తుల ప్రయత్నిస్తున్న అన్నారు. దేశంలోని పెట్టుబడిదారులు, కార్పొరేషన్ శక్తుల చేతిలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం వారి సలహా మీదకే పెన్షన్ పైన దాడి చేస్తుం దన్నారు. ఆర్థిక సంక్షోభాన్ని బూచిరాజు చూపించి పాలసీలను మార్చాలని ప్రయత్నిస్తుందన్నారు. విద్యా వైద్యం భూములు కార్పొరేట్ శక్తులకు కట్ట పెట్టాలని నారు. ఇలాంటి దివాలా కోరు విధానాలపై ప్రజా యుద్ధానికి టాప్ రా సమయత్వం కావాలని సారోజినీన మైన పెన్షన్ ఇవ్వగలరని కోరారు. టాప్రా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్నారు ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సి న డి ఏను ఇవ్వకపోవడం విచారకరమన్నారు. పెన్షన్ అనేది హక్కు తప్ప దయా దాక్షిణ్యాలతో ఇచ్చేది కాదన్నారు. టా ప్రా రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు పెన్షన్ ను భారంగా భావిస్తూ ఉన్నాయని ఇది సరైన విధానం కాదని దీనిపై సమగ్రమైన చర్చ జరిపి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కొత్తగా పదవి విరమణచేసిన పెన్షన్లకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమైనధన్నారు. పెన్షన్ బెనిఫిట్స్ అందక నరకయాత్రలు పడుతున్నారని పిల్లల పెళ్లిలు చేయలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. టాప్రా సంఘం దినదినాభివృద్ధి చెందుతూ ఇతర సంఘాలకు దీటుగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలోనిలు కాప్రా చేసే పనులపై ఆలోచిస్తున్నారని ఇటీవల పార్కు వద్ద జరిగిన ధర్నాలో ఇతర సంఘాల కన్నా టాప్ రా సంఘ సభ్యులు ఎక్కువగా పాల్గొనడం ఇతర సంఘాలు ఆలోచనలో పడ్డాయ అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో సంపాదక మూలమైన రైతులు కూలీలు చేతివృదారిలో కష్టాలు పాలు చేసేందుకు ప్రభుత్వాలు ఉన్నాయి తప్ప వారి బాధలను తొలగించే దిశగా నిర్ణయం జరగటం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్లపై సామాజిక రుగ్మతలను తొలగించే బాధ్యత వారిపై ఉందన్నారు. మానవ జీవితంలో ఉన్న మూడు దేశాల్లో చివరి దశ కీలకమైందని తాము ఏమి చేయలేమని వృద్ధాప్యాన్ని మీద వేసుకొని చేతులు ముడుచుకొని కాలక్షేపం చేయటం సరికాదన్నారు. నేటి రాజకీయ రంగం అవినీతి మయం అయి పోయిందని పార్టీలు కంపెనీలుగా మారి లాభాలుగా మలుచుకుంటున్నారు. 30 40 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగస్తులు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వక పోవడం అన్యాయం అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబె ల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సి న బకాయిలు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతుందని ఖజానాలో డబ్బులు లేవని తనను కోసిన డబ్బులు లేవని చెప్పడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డికి తగదన్నారు. మహాసభలకు టాప్ రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షత వహించగా కార్యదర్శి శ్యాంసుందర్ తన కార్యదర్శి నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. నివేదికపై పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ నివేదిక సమగ్రంగా ఉందని తెలిపారు. సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు. సమావేశంలో టాప్ రా ప్రెస్ నాయకురాలు డాక్టర్ లింగా అరుణ ప్రసంగించారు. సమావేశంలో నాయకులు కృష్ణారెడ్డి. అబ్దుల్ ఖాదర్, సమన్వయ కర్త పులి కృష్ణమూర్తి, కుక్కల గోవర్ధన్, ఏ పీ ఓ కడారి ప్రేమ్చంద్, సీనియర్ సిటిజన్ సంఘం నాయకులు ప్రకాష్ రావు, ఆర్టీసీ బాధ్యులు రామావతారం, టాప్రా రాష్ట్ర కమిటీ రమేష్, ఎల్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పిల పై దాడులు నియంత్రించాలని ఎమ్మెల్యే కి వినతి



మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ల పై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులు నియంత్రించాలని ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ కోరారు. ఈ మేరకు ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డికి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. వైద్య వృత్తిలో ఐదు ఆరెండ్ల పాటు నైపుణ్యం పెంచుకొని ఆర్ ఎం పీ లుగా నమోద్దై మారుమూల తండాలు గూడేలలో పేదలకు ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా రోగ్యం కాపాడుతున్న తమపై మెడికల్ కౌన్సిల్ దాడులు సరికాదని, గ్రామీణ వైద్యులు స్వేచ్ఛగా ఫస్ట్ ఎయిడ్ చేసే వెసులుబాటు ఇవ్వాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సుశృత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి, డివిజన్ అధ్యక్షులు ఎస్కె హుస్సేన్, ద్రోణ చారి, ఆర్ ఈ వెంకన్న, లక్ష్మణ్, రవి, ధర్మాచారి, రమేష్, వేణు, జానకిరాము, లింగయ్య, రాము, గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో...శ్రీ త్రిదండి ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ డిసెంబర్ 21 ప్రభాతవార్త** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గీతా మందిర్ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో భాగంగా ఆదివారం శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించగా భక్తులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు కోలాట ప్రదర్శనల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీయర్ స్వామి మాట్లాడుతూ గోదాదేవి ఆచరించిన తిరుప్పావై వ్రతాన్ని ఆచరించడం వల్ల వర్షాలు కురిసి పంటలు పండుతాయని, ప్రజలంతా సుఖంగా జీవిస్తారని అన్నారు. లోక కళ్యాణం కోసం పూజలు నిర్వహించడం విశేషము అన్నారు. ధనుర్మస ప్రారంభం ఆలయ నిర్వాహకులు తిరుప్పావై వ్రత పూజలతో పాటు సుదర్శన హోమం నిర్వహించడం శుభ సూచకం అన్నారు. వికాస తరంగిని సభ్యులు అన్ని దేవాలయాల్లో తమ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ ఠంయ్యాల ఫణికుమారాచార్యులు తిరుప్పావై పాశురములు భగవత్ గీత శ్లోకాలు చదివి భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారు కుశలయ్య, ప్రసాద్, గోళ్ళవేణు, బాజీ కౌన్సిలర్ సత్యవేణి శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.

## టాకా రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం పట్టణంలోని టాకా రోడ్డు ని 40 ఫీట్ల కి వి స్త రించ న ు న్న ట్ల మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం టౌన్ ప్లానింగ్ ఉద్యోగులతో కలిసి టాకారోడ్డు విస్తరణకై మార్కింగ్ చేపట్టారు. అనంతరం భవనాల యజమాను లకు కలిగి రోడ్డు వెడల్పు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి అందుకు సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి చొరవ తో రూ. 1కోటి 25లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. పెరిగిన పట్టణం జనాభాని దృష్టిలో ఉంచి వాహనాల రాక పోకలకు సౌకర్యవంతంగా ఉండేందుకు రోడ్డు విస్తరణ చేపడుతున్న ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ వెంకన్న, టిపిఓ అంజయ్య, పబ్లిక్ హెల్త్ ఏ ఈ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతంపై ప్రశంశలు

### జిల్లా బీజేపీ నాయకులు సజ్జల నాగి రెడ్డి



**మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాత వార్త** స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీజేపీ బలపర్చిన మండలం లో విజయం సాధించిన, పలు గ్రామాల, వార్డు సభ్యులను, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాడుగులపల్లి వి ఎస్ గార్డెన్ నందు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగి రెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి కన్మంత రెడ్డి హనుమంత రెడ్డిలు, ముఖ్య అతిధులుగా హాజరై గెలుపొందిన వార్డు సభ్యులు మద్రి కమలమ్మ, కోటేష్, మోనిక, సరిత, శివాని శ్రీకాంత్, భగవంత్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నర్సింహా, బీజేపీ జిల్లా నాయకులు కడియం సైదులు, రాం రెడ్డి, సత్యనారాయణ, గుడుగుంట్ల శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండలంలో హస్తందె పై చేయి

మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాత వార్త

స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మండల వ్యాప్తంగా 28 గ్రామ పంచాయతీ లకు గాను, 5 గ్రామాలైన పోరెడ్డి గూడెం, గజాలపురం, కొత్తగూడెం, దాచారం, చెర్వుపల్లి, గ్రామాలు ఏకగ్రీవం కాగ, అభంగ పురం లో, ఉపసర్పంచ్ ఎన్నిక జరిగింది. ఇందుగుల ఎన్నిక వాయిదాపడ గా, 17 గ్రామాలలో కాంగ్రెస్, 9 గ్రామాలలో బిఆర్ఎస్ , భీమన పల్లి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించగా. సోమవారం నూతన సర్పంచ్ లుగా, గెలుపొందిన వారు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా వారందరికి, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్. శుభాకాంక్షలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మానం



**మాడుగులపల్లి, డిసెంబర్ 21 ప్రభాత వార్త** స్థానిక సర్పంచ్ ఎన్నికలలోమండలంలోని పోరెడ్డి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన జూలకంటి లలిత శ్రీనివాస్ రెడ్డి. పార్టీ అభివృద్ధి కొరకు, గ్రామ సమస్యలపై, పార్టీ కీ కట్టుబడి పనిచేసి ఇటీవల సర్పంచ్ గా, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, గోపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొలువు దీరనున్న పంచాయతీ నూతన పాలకవర్గాలు

నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులు, వార్డు మెంబర్లు ఈనెల 22 న కొలువు ధీరనున్నారు, గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటినుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించారు, ఈ నెలలోనే మూడువిడతలుగాగ్రామపంచాయతీ పాలకవర్గ ఎన్నికలు నిర్వహించారు, ఈ ఎన్నికల లో గెలుపొందిన సర్పంచులువార్డు మెంబర్లు ఈనెల 22 న ప్రమాణ స్వీకారం చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా అధికారులు ఆయా



గ్రామపంచాయతీ లో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేశారు, నూతన పాలకవర్గంచే ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించనున్నారు, నేరేడుచర్ల మండలంలో మూడవ విడత నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో 19 గ్రామ పంచాయతీల కాను 3 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా 16 గ్రామపంచాయతీలకు, 168 వార్డులకు గాను 49 వార్డులు ఏకగ్రీవం గా ఎన్నుకోగా 119 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు, నూతనంగా ఎన్నికైన ఈ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నారు, ఇప్పటివరకు ప్రత్యేక అధికారుల పాలనలో సత్వరంగా సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనగా , పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం పంచాయతీ సేవలు సకాలంలో అంది ఇబ్బందులు తొలగి పోనున్నాయని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నందున గ్రామాలలో సందడి నెలకొంది

## న్యాయ ఫలాలు బాధితులకు అందేలా చూడాలి

హుజూర్ నగర్ క్రైమ్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త :

న్యాయాన్ని కోరుకుంటూ కోర్టులను ఆశ్రయించిన బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాకృష్ణ చౌహాన్ న్యాయవాదులను కోరారు. ఆదివారం స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ న్యాయవాదులు అనునిత్యం అధునాతన న్యాయ గ్రంథాలను, న్యాయ శాస్త్రాలను, ఉన్నత న్యాయస్థానాలు వెలువరించే తీర్పులను నిరంతరం చదువుతూ న్యాయ విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. హుజూర్ నగర్ కోర్టులో తను అతి కొద్ది కాలం పాటే పని చేసినప్పటికీ న్యాయవాదులు నాకు సహకరించిన తీరు ఈ ప్రాంత వాతావరణం ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ఏదైనా సందర్భంలో కఠినంగా వ్యవహరించినట్లయితే అది వృత్తిపరమైన చర్య తప్ప వ్యక్తిగతం కాదన్నారు. తనకు అన్ని విధాలుగా సహకరించిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ పరంగా ఏదైనా సందేహం ఏర్పడినప్పుడు అదనపు జిల్లా న్యాయమూర్తి చేత నివృత్తి చేసుకునే వారమని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



న్యాయవాదులు అదనపు జిల్లా న్యాయమూర్తి దంపతులు రాధాకృష్ణ చౌహాన్, డాక్టర్ జ్యోతి లను పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు రవికుమార్, ధూళిపాల శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శ్రీవల్లి, కొట్టు సురేష్, ఎమ్మెస్ రాఘవరావు, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, దీపిక, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఐ సీనియర్ నాయకుడు మృతి



గరిడేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి లో సిపిఐ సీనియర్ నాయకుడు నూకల రంగారెడ్డి (80) ఆదివారం మృతి చెందాడు. రంగారెడ్డి మృతదేహానికి వివిధ పార్టీ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రంగారెడ్డి ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. రైతాంగ ఉద్యమంలో, వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలలో ముందుండి పోరాడైన వ్యక్తి అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం రంగారెడ్డి అలుపెరగని పోరాటం చేశారని ప్రధానంగా దొడ్డ నరసయ్య, గొట్టా నారాయణరావు పాల్వాయి రామ్ కోటేశ్వరావుల నాయకత్వంలో హుజూర్నగర్ పాత తాలూకా లో నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో రంగారెడ్డి పాల్గొన్నారు అని వారు గుర్తు చేశారు. రంగారెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, సిపిఐ నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎడ్ల అంజన్ రెడ్డి, కొమ్మరాజు వెంకట్ తో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి గజమాలతో సన్మానం



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 21, ప్రభాత వార్త :

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పట్టణంలోనిమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం యాతవాకిళ్ళ గ్రామ ఇంచార్జ్ తన్నీరు మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో యాతవాకిళ్ళ సర్పంచ్ గా ఎన్నికైన కుక్కల కరుణ నాగరాజు, ఉప సర్పంచ్ బొమ్మకంటి బాలనాగయ్య, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులురాలు కాసాని వీరమ్మ, మఠంపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్ లు కలిసి భారీ గజమాలతో సన్మానించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలపరిచిన యాతవాకిళ్ళ సర్పంచ్ వార్డు సభ్యులను గెలి పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞత లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని, అర్హులైన పేదలకు పక్క ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మాలోత్ బాలు, కుక్కల పెద్ద సైదులు, కుక్కల భాస్కర్ రావు, రాచమల్ల స్రవంతి, నక్క శ్రీదేవి మాలోత్ వినోద్ పాల్గొన్నారు

## నేడేనూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం

చింతలపాలెం (ప్రభాతవార్త) డిసెంబర్ 21 :

ఈనెల 17న జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్ లు నేడు ప్రమాణ స్వీకారంకు సిద్ధమయ్యారు. మండలంలో ఉన్నటువంటి 16 గ్రామపంచాయతీలకు నూతన పాలకవర్గం నేడు ఆయా గ్రామపంచాయతీలలో ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. పలు గ్రామాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు గ్రామపంచాయతీలను ముస్తాబు చేసుకుంటున్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి నూతన సర్పంచులు వారి వారి బంధువులను నూతన సర్పంచులు వారి వారి బంధువులను స్నేహితులను ఆహ్వానిస్తున్నారు.





## 23న శ్రీ కోదండ రామాలయంలో అన్న కూట మహోత్సవం

నేరేడుచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా ఈనెల 23న మంగళవారం అన్న కూట మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఆదివారం తెలిపారు, ఆలయ పూజారి బృందావనం శ్రీ రామ నర్సింహతేజఆధ్వర్యంలోమంగళవారం తెల్లవారుజామున 5గం.ల నుండి నిత్య అర్చన, చతుర్వేద పారాయణం, ఉపనిషత్తుల పారాయణంతో తిరుప్పావై సేవా కాలం, అనంతరం ఉదయం 7.30 గంటలకు స్వామివారి ముందు పులిహోర రాసిగా పోసిఅన్న కుట మహోత్సవం, నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ కోదండ రాముడి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## ఘనంగా శ్రీవిష్ణుసాహస్రనామ పారాయణములు


మేళ్ళచెరువుడిసెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ 6వ రోజు కార్యక్రమాలలో భాగంగా శ్రీవిష్ణుసాహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, తిరుప్పావై 6వ పాశురగానం, పఠనం, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక చైతన్యం, సామాజిక విలువలతో కొనసాగుదాం.

. హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :



సాంస్కృతిక చైతన్యం సామాజిక విలువలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఇస్కాఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో ఇస్కాఫ్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భిన్నమైన సంస్కృతులను ఐక్యం చేస్తూ అభివృద్ధి కోసం కదలాలని పిలుపునిచ్చారు. మేధావులు కళాకారులు విద్య సామాజిక అభివృద్ధిలో భాగ స్వాములుగా మారాలని కోరారు ఈ సందర్భంగా జిల్లా ఇస్కాఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఇస్కాఫ్ జిల్లా అధ్యక్షుడి గా కాంచనపల్లి రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దొంతగాని సత్యనారాయణ తో పాటు కార్య వర్గ సభ్యు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పివి దుర్గాప్రసాద్ ధర్మురి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయ వాది శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య, దేవిశెట్టి పద్మ, జగన్మోహన్ రెడ్డి, గోపన బోయిన వెంకటేశ్వర్లు, గొట్టిము క్కల రాములు చంద్రమౌళి, జగ న్ నాయక్, బత్తిని ధర్మయ్య, నర సింహారావు తదితరులు పాల్గొ న్నారు

# నేడు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**... ఏడు సంవత్సరాల తర్వాత పదవులలో కొత్త పాలకవర్గం..... అనేక సమస్యలతో స్వాగతం..**

**... రాజాపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ పాలకవర్గం నేడు ప్రమాణ స్వీకారం చేస్తుండగా ఆయా గ్రామంలోని అనేక సమస్యలతో వారికి స్వాగతం పలకనుంది. దాదాపు 22 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు కొనసాగుతుండగా, అరకొర నిధులు, పలు కారణాలతో గ్రామంలో అనేక సమస్యలు పేర్కొన్నాయి. ప్రజల కనీస అవసరాలైన నీరు, వీధి దీపాలు, మురికి కాలువలు, పారిశుద్ధం పరిస్థితులు ఇబ్బందికరంగానే కొనసాగాయి. అన్ని గ్రామాల్లో కొందరి ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు దక్కకుండా పోయాయి. కొత్తగా ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సి ఉంటుంది. అందుకు వారికి అధిక మొత్తంలో నిధులు అవసరం ఉంటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలకు అందించాల్సిన నిధుల కంటే అదనంగా కూడా మంజూరు చేయాల్సి వస్తుంది. లేకపోతే ప్రభుత్వానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ముున్ముందు ఇచ్చే దరఖాస్తులకు అర్థం లేకుండా పోతాయి. గ్రామపంచాయతీ పాలకవర్గం సమస్యల పరిష్కార కోసం ప్రభుత్వాలకు ఇచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ప్రజలు ఈ సందర్భంగా కోరుతున్నారు. అంతేకాకుండా అన్ని గ్రామ పంచాయతీలలో కార్యదర్శుల భర్తీ జరగాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా 22 నెలల తర్వాత కొలువు తీరుతున్న గ్రామపంచాయతీ కొత్త పాలకవర్గానికి పాలన కత్తి మీద సాము లాంటిదే అనిపిస్తుంది.

## రఘునాథపురంలో ధనుర్మాస ఉత్సవాలు

**రాజాపేట, డిసెంబర్ 21, ప్రభాతవా**

రఘునాథపురం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో ఆదివారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయ అర్చకులు చక్రవర్తుల శ్రీనివాస చార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పూర్వ మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామా ర్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం మహిళల మంగళ హారతులతో భక్తుల గోవింద నామస్మరణతో భజనలతో పాశురాల పఠనం చేస్తూ శ్రీ స్వామివారికి అమ్మవార్లకు మంగళ హారతులతో మంగళ నీరాజ నాలు పాడుతూ తులసి దళాలను సమర్పణ చేశారు ఆరవ పాశుర తాత్ప ర్యాన్ని వివరిస్తూ ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అంటూ అమ్మవారిని కీర్తిస్తూ ఆరవ పాశురవిశిష్టతను భక్తులకుతెలియజేశారు, అనంతరం భక్తుల గోత్ర నామాల తో అర్చనలు శ్రీ స్వామివారికి అమ్మ వార్లకు విజ్ఞాపన చేస్తూ భక్తుల కోరికలు సంకల్పాలు నెరవేరాలని విన్న వించారు నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పణ చేశారు

## పాలకవర్గాలకు హార్దిక శుభాకాంక్షలు

**ఆలేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

మండలంలోని 16 గ్రామాలలో నూతనంగా ప్రమాణస్వీకారం చేస్తున్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులందరికీ కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. నేడు బాధ్యతలు స్వీకరిస్తున్న పాలకవర్గాలు పార్టీ భేదాలను పక్కనబెట్టి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి, ప్రజలకు ఉపయో గపడే విధంగా పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, రోడ్లనిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిమెరుగైన పాలన అందించాలన్నారు.

## సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదు

**తుర్కపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవా ర్త**

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిని పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు అన్నారు. ఆదివారం మాదాపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఏమైనా కారణాలు ఉంటే తనను వివరించి డిసిసి అధ్యక్షుడు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మాదాపూర్ గ్రామంలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థి కావడి అశోకుని సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడితే అనాటి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డమీద సత్యనారాయణ వేరే అభ్యర్థికి మద్దతు చేసి కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమయ్యారన్నారు. అప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గత 6 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ అభ్యర్థులు బిజెపి అభ్యర్థికి సపోర్టు చేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అప్పుడు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒక బీసీ బిడ్డ 13 సార్లు పాల చైర్మన్గా గెలిస్తే ఆయనకు ఒక డైరెక్టర్ పదవి ఇవ్వాలని అడిగినట్లు, మదర్ డైరీ చైర్మన్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి ఓసీలకు ఇవ్వడం జరిగిందని, బీసీలను పట్టించు కోవడంలేదని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్టీకి ఇవ్వడం జరిగిందని, బీసీలకు, ఎస్సీలకు న్యాయం అన్యాయం జరిగిందని అడిగినందుకే తనను అకారణంగా సస్పెండ్ చేశారని, ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య గెలుపు గురించి మూడు మండలాల్లో ప్రచారం నిర్వహించి గెలిపించామని అన్నారు . ప్రశ్నించే గొంతుకను కక్ష కట్టి అకారణంగా సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్యే చెప్పుడు మాటలు వినడం మానాలని , ఇప్పటికైనా వెంటనే సస్పెన్షన్ విరమించుకోవాలని అన్నారు రాబోవు కాలంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ,ఎంపీటీసీలు అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీ మరింత ప్రతిష్టంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయడం వల్ల నష్టం జరుగుతుందని ,రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభావం చూపుతోందని అన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆలేరు, డిసెంబర్ 21 (ప్రభాతవార్త):**

ఆలేరు పట్టణంలోని విశ్వభారతి విద్యాలయం పాఠశాలకు చెందిన 2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏజీఎస్ గౌడ సంఘం భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బాపూరెడ్డి, కొప్పుల రమాదేవిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, పరస్పరం ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఉపేందర్, విజయ్‌కుమార్, శ్రీకాంత్, పరమేశ్వర్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, నళిని, రేణుక, లక్ష్మి, విజయలక్ష్మితో పాటు పలువురు పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం



**ఆలేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

ఆలేరు మండలంలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన నూతన వార్డు మెంబర్లుగా కొలనుపాక గ్రామానికి చెందిన తెరాల బాల శంకర్, గుండ్లగూడెం గ్రామానికి చెందిన గంగాధరి లత శ్రీనివాస్ విజయం సాధించిన సందర్భంగా కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, జిల్లా మీడియా అధ్యక్షుడు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, మండల అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు, కొలనుపాక గ్రామ అధ్యక్షుడు తెరాల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారం చేయించే అధికారులు వీరే

**రాజాపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

నూతన సర్పంచులను ప్రమాణ స్వీకారం చేయించే అధికారుల జాబితాను ఆదివారం అధికారులు ప్రకటించారు. బసంతాపురం బాదిని వెంకటరమణ, బేగంపేట గొల్లపల్లి పద్మజ, బొందుగుల ఇంద్రకార్ అనిత,బూరుగుపల్లి అల్లం ఎన్నారెడ్డి, చల్లూరు బాదిని వెంకటరమణ,దూది వెంకటాపూర్ భరత్ కుమార్, జాల షేరీ వెంకటేశ్వర్ రెడ్డి,కాల్వపల్లి ఆవుల కిషన్, కొండేటి చెరువు నరసింహ, కుర్రారం పరుచూరి సాయి చైతన్య, లక్ష్మక్క పల్లి కటకం భాస్కర్, మల్లగూడెం ఎండి ఖలీల్ అహ్మద్,నర్సాపూర్ ఆవుల కిషన్, నమిల మెరిగ భరత్ కుమార్, న్యూజాల శేరి వెంకటేశ్వర్ రెడ్డి, పాముకుంట ఎండి ఖలీల్, పారుపల్లి ఇంద్రకర అనిత, పుట్టగూడెం నరసింహ, రఘునాథపూర్ కే . నాగవేణి, రాజపేట్ ఆవుల కిషన్, రేణిగుంట గొల్లపల్లి పద్మజ, సింగారం శేరి వెంకటేశ్వర్ రెడ్డి, సోమారం కటకం భాస్కర్లు ప్రమాణస్వీకారం చేయించనున్నారు.




## ప్రథమ బహుమతి పొందిన శ్రావిక

**రాజాపేట డిసెంబర్ 21 ప్రభాతవార్త :**



శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని శనివారం రాజాపేటలో జడ్పీహెచ్ఎస్ లో తెలంగాణ గణిత ఫోరం తరపున గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని మోత్కుపల్లి శ్రావిక మొదటి బహుమతి పొందారు. రాజాపేట మండల గణిత ఫోరం కన్వీనర్ పి.రాంప్రసాద్ మొదటి బహుమతి పొందిన శ్రావిక కు బహుమతిని ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుస్సా రమేష్ విద్యార్థిని ని అభినందిస్తూ ఈనెల 30వ తారీఖున జిల్లా స్థాయిలో జరిగే గణిత పోటీ పరీక్షకు అర్హత సాధించిందని తెలిపారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు ఆశీస్సులు అందించారు.


## బొందుగుల కురుమ యువజన సంఘం ఏర్పాటు



**రాజపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం బొందుగుల బీరప్ప అసోసియేషన్ కమిటీ ఏర్పాటు జరిగింది. ఆదివారం వారు వివరాలు చెప్పారు. అధ్యక్షులు గా జెట్ట శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బాల్ల శ్రీకాంత్, మర్ల కర్ణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీని చేనేత శాలువాలతో సత్కరించిన యువత అభినందనలు తెలిపారు.

## పాత గుట్టలో సాంప్రదాయంగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు.



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పాత గుట్టలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో వేకువ జామున ఆరవ పాశుర పఠన్న ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ స్వామివారి ముందు ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవా చార్యులు ఇతర అర్చక స్వాములు పూజలు నిర్వహించి భక్తులకు కార్యక్రమాన్ని తెలిపారు. వేకువజామున మహిళలు మంగళహారతులతో శ్రీ స్వామివారి ముందు పూజలు చేశారు.

## ఘన నివాళి


**రాజాపేట డిసెంబర్ 21 ప్రభాతవార్త**

రాజపేట మండలం బేగంపేట గ్రామంలో గుర్రం నరసయ్య మరణించగా ఆదివారం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జోహార్పించారు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ చిగుళ్ల లింగం మాట్లాడుతూ బేగంపేటలో జరిగిన భూ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు ఈ కార్యక్రమంలో మూల పోచయ్య మూల హరినాథ్ జిల్లా భూపతి వెంకటయ్య దేవి సత్తయ్య తదితరులున్నారు.

## నూతన సర్పంచులకు ఎమ్మెల్యే సన్మానం

*తిరుమలగిరి డిసెంబర్ 21 (ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు 13 గ్రామ పంచాయతీ సర్పంచులు గా కాంగ్రెస్ పార్టీకి



చెందిన అభ్యర్థులుగా నూతనంగా సర్పంచులుగా గెలుపొందిన వారిని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఘనంగా సన్మానించారు. గెలిచిన సర్పంచులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ఇదే ఉత్సాహం, ఐక్యతతో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వారినే గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ జమ్మిలాల్ కందుకూరు లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయాలి

**విజయ్‌కుమార్ మాది**

*మోతె, డిసెంబర్ 22 (ప్రభాత వార్త...*

మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 30వ తేదీన కోదాడలో నిర్వహించనున్న కర్ల రాజేష్ సంతాప సభను విజయవంతం చేయాలని



మోతె మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ పిలుపులో భాగంగా ధర్నాలు, మానవహారాలు, దీక్షలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్ మాదిగ, జిల్లపెల్లి సుందర్, దుర్గారావు, కత్తుల రవి, జనక వెంకటేష్, దోసపాటి ఏసు, ఏపూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## దశదినకర్మకు హాజరైన నాయకులు..

*నూతనకల్.. డిసెంబర్ 21 (ప్రభాతవార్త..*

మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తండ్రి యొక్క దశదిన కర్మకు బిజెపి పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి దశదిన కర్మకు మండల బిజెపి పార్టీ నాయకులు హాజరై వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెంకట్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రవికుమార్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ మాదిరెడ్డి క్రాంతికుమార్ దేవి రెడ్డి వెంకట్ రెడ్డి ఇమ్మారెడ్డి వెంకట్రెడ్డి బండి అనిల్ బత్తిని మనోజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*సూర్యాపేట టౌన్, డిసెంబరు 21, (ప్రభాతవార్త:*

ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ డీవీ శేషగిరిరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని దాసాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలోకోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వారి సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిఅనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెల తమ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా జనరల్ మెడిసిన్, గైనిక్, ఆర్థో, కార్డియాలజీ విభాగాలలో వైద్యులు పరీక్ష ించి అవసరమైన వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అండ్ అడ్మిన్ ఏజీఎం పైలా శంకరరావు, సీనియర్ ఈహెచ్ఎస్ మేనేజర్ పి. వెంకటరమణ, అడ్మిన్ మేనేజర్ దుస్సా సైదులు, బి. కృష్ణ, బి. జీవన్, మహేష్, రవి, కిరణ్, పి. సతీష్, ప్రభాకర్, సురేందర్, నాగరాజు, నవీన్, శివ, కంపెనీ ఉద్యోగులు, సిబ్బంది, పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

*తుంగతుర్తి. డిసెంబర్ 21. (ప్రభాతవా*

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని మాజీ శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సి రెడ్డి అన్నారు ఆదివారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని షేక్ సయ్యద్ ప్రాంగణం (బండారు ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో) టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య అధ్యక్షతన జరిగాయి. సమావేశానికిముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేసిన అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా విద్యార్థులలో విద్యాభ్యాసము సరియైన రీతిలో జరుగుతున్నదని ప్రతి తరగతికి కనీస విద్యార్థుల సంఖ్య ఉండేలా కృషి చేయాలని అన్నారు .ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటీకరణ , సరళీకరణ, ప్రపంచీకరణ కు ప్రభావితం కాబడి ఆర్థిక పరంగా మధ్యతరగతి లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉద్యమాలే శరణ్యమని తెలిపారు, 2023 జూలై నుంచి అమలు కావలసిన పే రివిజన్ కమిషన్ రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని , పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలను, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సరెండర్ బిల్లులు, టీఎస్జీఎల్ఐ బిల్లులు ,మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. కేజీబీవీ ఉద్యోగులకు, సమగ్ర శిక్ష నాఉద్యోగులకు మినిమం బేసిక్ పే అమలు చేయాలని తెలియజేశారు. ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశాల్లో భాగంగా ముందుగా జాతీయ జెండా, ఎస్టీఎఫ్ఐ పతాకము, టీఎస్ యుటిఎఫ్ పతాకాలను సీనియర్ నాయకులు భీమిరెడ్డి సోమిరెడ్డి, జోగునూరి దేవరాజు ,ఒరుగంటి అంతయ్య లు ఆవిష్కరించారు .అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ ఈ సమావేశంలో రాష్ట్ర టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేశం , కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కోశాధికారి ఎర్ర సైదులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి కే అరుణ భారతి ,జిల్లా కోశాధికారి వెంకటయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు జె కమల, టాప్రాజిల్లా అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ మంగ ,



పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, సిఐటియు బాధ్యులు బుర్ర శ్రీనివాస్ మల్లెపాక రవీందర్. పాలకుర్తి ఎల్లయ్య పాల్గొన్నారు




## నేడు గణిత మేధావి రామానుజన్ జయంతి -

### విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే జాతీయ గణిత దినోత్సవం

*జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 21 (ప్రభాత వార్త)*

భారత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజును పురస్కరించుకుని నేడు దేశవ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. పరిమిత వనరులు, కఠిన పరిస్థితుల మధ్యనూ తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ గణిత శాస్త్రాన్ని ఆశ్చర్యపరిచిన రామానుజన్ జీవితం నేటి విద్యార్థులకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది. సాధారణ సంఖ్యలలోనూ అసాధారణ రహస్యాలను వెతికిన



రామానుజన్, తన సమీకరణాల ద్వారా గణితానికి కొత్త దిశలు చూపారు. కష్టాలను అడ్డంకులుగా కాకుండా అవకాశాలుగా మలచుకున్న ఆయన జీవన ప్రయాణం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధన పట్ల అంబిషన్‌ను పెంపొందిస్తోంది. "పెద్ద కలలు కనే ధైర్యం ఉంటే ఎలాంటి పరిమితులైనా అడ్డుకావు" అనే సందేశాన్ని ఆయన జీవితం స్పష్టంగా చాటుతోంది. రామానుజన్ అపూర్వ ప్రతిభకు ప్రతీకగా నిలిచిన సంఖ్య 1729 గణిత ప్రపంచంలో"రామానుజన్ సంఖ్య"గా ప్రసిద్ధి చెందింది. తన చివరి రోజుల్లో ఆసుపత్రిలో ఉన్న సమయంలో ఆయనను పరామర్శించేందుకు వచ్చిన ప్రొఫెసర్ కార్ నెంబర్ 1729 అని చూసి, "ఇందులో ప్రత్యేకత ఏమీలేదు" అని వ్యాఖ్యానించగా, రామానుజన్ మాత్రం ఇది ఒక విశిష్ట సంఖ్య అని వివరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. 1!! + 12!! = 1729,9!! + 10!! = 1729అనే రెండు వేర్వేరు ఘనసంఖ్యల మొత్తంగా వ్యక్తమయ్యే అత్యల్ప సంఖ్య ఇదేనని ఆయన వివరించారు. సంఖ్యలను కేవలం లెక్కలుగా కాకుండా ఆలోచనగా, ఆవిష్కరణగా చూడాలన్న రామానుజన్ దృష్టికోణం నేటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తోందని, గణితం సైన్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలకు మూలాధారమని విద్యావేత్తలు పేర్కొన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ రామానుజన్ జీవితం, ఆశయాలను స్మరించుకోవాల్సి న అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గణిత అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గణితాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరికీ జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలను 'ప్రభాత వార్త' పత్రిక తరఫున తెలియజేస్తున్నాం.

## రాజీమార్గమే రాజమార్గం

*తుంగతుర్తి . డిసెంబర్ 21. (ప్రభాతవా*

రాజీ మార్గమే రాజ మార్గమని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి. గౌస్ పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ మెగా లోకదాలత్ పాల్గొని మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా సివిల్, క్రిమినల్ పెండింగ్ కేసులతో ఇబ్బంది పడుతున్న కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో జరిగే తప్పులను సరిదిద్దుకోవాలన్నారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సివిల్, క్రిమినల్ కేసులపై ప్రజలకు అవగాహన కల్పించారు. లోక్ అదాలత్ కు హాజరైన కక్షి దారులకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, న్యాయవాదులు, సర్కిల్ సీఐలు నరసింహారావు నాగేశ్వరరావు, ఎస్ఐలు క్రాంతి కుమార్, నాగరాజు, వీరన్న, సైదులు, మహేష్, వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి చుక్కాని లాంటివారు సర్పంచి

## అందర్నీ కలుపుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి అండగా ఉండాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడి**



మర్రిగూడ (మునుగోడు)డిసెంబర్ 21 ప్రభాతవా

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందనలు తెలిపారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో నూతన సర్పంచుల, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ని నారాయణ పూర్, చౌటుప్పల్ మండలాల గెలిచిన గ్రామ సర్పంచులను, వార్డ్ మెంబెర్ లను ప్రతి ఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని తన పర బేధాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు.. గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లు మునుగోడు లోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవడంతో క్యాంపు కార్యాలయం అంతా కోలహలంగా మారింది ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ముఖ్య నాయకులు ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు...

# అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భూదానం

**రావుల ఎల్లప్ప ధర్మపత్ని శ్రీమతి మాధవి మహత్తర సేవ**



మర్రిగూడ(గట్టుప్పల్) డిసెంబర్ 21 ప్రభాత వార్త

గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో నిర్మించనున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ మహాయజ్ఞానికి ఒక పవిత్రమైన ఆరంభంగా, గ్రామానికి చెందిన రావుల ఎల్లప్ప ధర్మపత్ని శ్రీమతి మాధవి సుమారు ఐదు లక్షల రూపాయల విలువైన తమ స్వంత భూమిని భక్తి శ్రద్ధలతో భూదానంగా సమర్పించడం అభినందనీయమైన, ఆదర్శప్రాయమైన కార్యంగా నిలిచింది. ఈ పవిత్ర కార్యాన్ని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి, వెల్మకన్నె ఆధ్వర్యంలో అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్వహిస్తున్నారు. ఇది కేవలం ఒక దేవాలయ నిర్మాణ కార్యక్రమమే కాకుండా, గ్రామాభివృద్ధికి, భక్తుల ఐక్యతకు, సాంస్క ృతిక విలువలకు ప్రతీకగా నిలవనుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. భక్తి, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలిచిన ఈ మహత్తర భూదానం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారుఈ కార్యక్రమంలో రావుల రమేష్, భీమనపల్లి అచ్చయ్య, మాజీ ఎంపీటీసీ కంపె దుర్గయ్య, చలమల్ల నర్సి రెడ్డి, గంజి ఇన్నారెడ్డి, దెండె నాగరాజు, కృష్ణారెడ్డి, దెండె జంగయ్య, భీమనపల్లి శంకర్, భీమనపల్లి రాజు, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొని భూదానం చేసిన దాత కుటుంబాన్ని ఘనంగా సన్మానించారు.

# ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం కావాలి: డాక్టర్ మురళీకృష్ణ




వైరా టౌన్ డిసెంబర్ 21 (ప్రభాతవార్త)

సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమని ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మారాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఆకాంక్షించారు.వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత జన్మదిన వేడుకలు ఆదివారం వైరాలో ఘనంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా వరసిద్ధి వినాయక మందిరంలో గోవులకు తౌడును 12 వార్డులో ఉన్న అంగనవాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులను శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ ను ఈ సందర్భంగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన సాంకేతికత సోషల్ మీడియా యుగంలో ప్రస్తుత విద్య వ్యవస్థ కేవలం మార్కులు ర్యాంకులు చుట్టూనే తిరుగుతుందని ఇది మనిషిని సంస్కరించలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నాటితరం ఆలోచన విధానం విలువలు నేడు కల్తీ కేవలం ఉద్యోగం సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్ధకతను మరిచిపోతున్నారని మురళీకృష్ణ తెలిపారు. మరల పాతకాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదవవలసిన వలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ఇచ్చే సంతృప్తి తాత్కాలికమైనదని పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతం అని పేర్కొన్నారు. మాదినేనిసునీత తమ పుట్టినరోజున వివిధ సేవా కార్యక్రమాలు చేయటం సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి చదువుకు అవసరమైన రీడింగ్ ప్యాడ్స్ ను విరాళంగా అందించిన సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి జ్ఞాన వికాసానికి బలమైన పునాదిని వేస్తాయని మీ సేవా భావం సామజిక బాధ్యత మరెందరుకు ఆదర్శంగా నిలవాలని మీ జీవితం ఎల్లప్పుడూ ఆరోగ్యం ఆనందం విజయాలతో నిండిపోవాలని తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులందరు సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సునీత మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు,లయన్స్ క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి,నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు కొల్లా రాంబాబు, మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య, సరిపుడి రాము, గ్రంథ పాలకులు రోహిత్ పాల్గొన్నారు.

## చౌటుప్పల్




# కురమ సంఘ ఆధ్వర్యంలో దసరా ,దీపావళి వేడుకలు





యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

భువనగిరి మండలం స్వర్ణగిరి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో 45వ దసరా,దీపావళి సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల అయిలయ్య, ట్రస్ట్ బోర్డు మెంబర్ ఎగ్గే మల్లేష్, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు, ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన కురుమ సర్పంచులను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమం కురుమ సంఘ ఐక్యతను, సామాజిక అభివృద్ధి లక్ష్యాలను ప్రతిబింబించేలా ఉత్సాహభరితంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

# భూపాల్ రెడ్డి ని సన్మానించిన నాయకులు



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ఇటీవలి నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించినందుకు గాను తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామ సర్పంచి మాతంగి శోభన్ బాబు గ్రామ కాంగ్రెస్ నాయకులు తో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రోటోకాల్ కార్యాలయంలో దేవస్థాన ఈఓ వెంకట్రావ్ అకస్మిక తనిఖీ.

## దర్శనాలలో సాధారణ భక్తులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి.

యాదగిరిగుట్ట, డిసెంబర్ 21,ప్రభాతవార్త:



యాదగిరి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం ఈఓ ఎస్. వెంకట్రావ్ ప్రోటోకాల్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ప్రోటోకాల్ విభాగం పనితీరు, విధి నిర్వహణ తీరు, అమలులో ఉన్న విధానాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వి ఐ పి కార్యక్రమాల షెడ్యూల్, ఉన్నతాధికారుల దర్శన ఏర్పాట్లు, ఇతర గౌరవనీయుల ప్రోటోకాల్ వివరాలు, అలాగే ప్రోటోకాల్‌కు అర్హులైన వ్యక్తుల వివరాలను విచారించి పరిశీలించారు. సంబంధిత రిజిస్టర్లు, రికార్డులు, ఫైళ్ళను పరిశీలించి, విధివిధానాలు సక్రమంగా పాటించబడుతున్నాయా లేదా అన్న విషయంపై ఆరా తీశారు. అలాగే దాతలకు,ఆర్మీ అధికారులకు కల్పిస్తున్న ప్రోటోకాల్ దర్శన సదుపాయాలు, వారికి అందిస్తున్న సౌకర్యాలు, దర్శన సమయంలో అనుసరిస్తున్న మార్గదర్శకాల సిబ్బందిని అడిగి తెలుసుకుని, వాస్తవ పరిస్థితిని పరిశీలించారు. ఆదివారం రోజు విఐపి కి సంబంధించిన దర్శన లేఖలు, ఇతర సూచనాత్మక, అనుమతి లేఖలను తనిఖీ చేసి పరిశీలించారు. ప్రోటోకాల్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, అయితే సాధారణ భక్తులే దేవస్థానానికి ప్రధాన ఆధారం అన్న విషయాన్ని ప్రతి ఉద్యోగి గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దర్శనాల్లో సాధారణ భక్తులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి అసౌకర్యం కలగకూడదని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు.ప్రోటోకాల్ విభాగం సిబ్బంది పూర్తిస్థాయి బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అన్ని దర్శనాలు నిబంధనల ప్రకారమే ఉండాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా క్రమశిక్షణతో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని వారు తెలియజేశారు.

# గ్రామ పంచాయతీల ముస్తాబ్



మునగాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికిగ్రామపంచాయతీలు ముస్తాబు చేసి మండల వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీల లో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామపంచాయతీ లను నూతన రంగులతో ఆకర్షణీయంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి సమావేశం నిర్వహించనున్నట్లు కార్యదర్శులు తెలిపారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామంలోని ప్రజాప్రతినిధులు ప్రజలు హాజరు కావాలని కోరారు.

# ఉపాధి హామీ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలి

గరిడేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

: ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకిస్తూ ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుతో తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే పథకాన్ని రద్దు చేయడం బిజెపి, ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమైనని ఆరోపించారు. కొత్త చట్టం అమలు అయితే ఉపాధి హామీలో ఉన్న పథకాలు, నిబంధనలు, మార్గదర్శకాలు రద్దవుతాయని అన్నారు. కొత్త చట్టంలో 90




యంత్రాలు, మెటీరియల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం పదిహేళ్లుగా ఈ చట్టానికి నిధులు తగ్గిస్తూ కొత్త జీవోలు తెచ్చి పేద ప్రజల, కార్మికుల కుటుంబాలను భయభ్రాంతులను చేస్తుందని ఆరోపించారు. దీనికోసం ప్రజలందరూ ఐక్యమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమంలో ఎస్.కె నాగులు మీరా, కూరగాయల కమలమ్మ, ఆలం వాసు, మల్లీశ్వరి, ఎస్.కె అలీ, సింగం రాములు, జాన్వి, సమ్మక్క, గోపి, శైలజ, కాసింబి, పావని, సైదాబీ, భాస్కర్, సారమ్మ, ఇమాంబి, లక్ష్మమ్మ, బాబు, వలి పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీస్ ప్రారంభించిన సర్పంచ్ సుంకే



యాదగిరిగుట్ట,డిసెంబర్21, ప్రభాతవార్త:

ప్రయాణికుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుండి యాదగిరిగుట్ట వయా సాదువెల్లి మీదుగా కొడవటూర్, సిద్దిపేట కు నూతన ఆర్టీసీ బస్ సర్వీస్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాదువెల్లి గ్రామానికి విచ్చేసిన బస్సుకు సర్పంచ్ సుంకె ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.అనంతరం సర్పంచ్,పాలకవర్గ సభ్యులు బస్టాండ్ వద్ద బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, డ్రైవర్, కండక్టర్లకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ. ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ బస్సు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు యాదగిరిగుట్ట బస్టాండ్ నుండి బయలుదేరి 9 గంటలకు కొడవటూరుకు చేరుకుంటుంది. అనంతరం యాదగిరిగుట్టకు చేరుకొని 10 గంటల 30 నిమిషాలకు సిద్దిపేటకు బయలుదేరుతుంది, సిద్దిపేట నుండి మధ్యాహ్నం 1:20 నిమిషాలకు యాదగిరిగుట్టకు బయలుదేరుతుందని మరల సాయంకాలం4 గంటలకు కొడవటూరుకు వెళ్లి తిరిగి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులగం రవికుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు డొంకెన బాలరాజు గౌడ్, దుబ్బాసి కుమారస్వామి, డొంకెన శ్రీకాంత్ గౌడ్, ఈడెం రామకృష్ణ,కాకల్ల లావణ్య, ఇంజ మణెమ్మ,బస్సు యజమాని డొంకెన రాములు గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 21 ,ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అరవరోజు ఆదివారం ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, శ్రీకృష్ణ గోదా అష్టోత్తర శతనామావళి, సేవా కాలం, ఆరిగింపు మంగళ శాసనం,పాసురు తాత్పర్యం,పల్లకి సేవ,తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు,శ్రీనివాసచార్యులు, రంగా చార్యులు, యరగాని గోపాలం, పూర్ణ, గురవయ్య, సత్యనారాయణ,బ్రహ్మం, వెంకటేశ్వర్లు,కొత్త కళావతి,లక్ష్మి,అనసూర్య, ఉషారాణి, పుష్ప,మమతా, అరుణమ్మ, సక్కుబాయమ్మ, ఎలమంచమ్మ,ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్,వై రమేష్, ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ పురస్కారం అందుకున్న రాజశేఖర్



గరిడేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :

రంగాపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాజశేఖర్ రాష్ట్ర ఉత్తమ పురస్కారం అందుకున్నారు. హైదరాబాదులోని ప్రిన్స్ పాల్స్, ప్రధానోపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలోఆయనకు ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో మానసిక వికాసం, సమాజ సేవలో రక్తదానం, పర్యా వరణ పరిరక్షణ, జీవన్ నైపుణ్యాలు పెంచే విషయంలో రాజశేఖర్ సేవలం దిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయనకు రాష్ట్ర ఉత్తమ పురస్కా రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, కార్యక్రమ నిర్వాహకులు యాదగిరిరెడ్డి, రవీందర్, జోత్స్న దేవి, ఉమాదేవి పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.....



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

హుజూర్ నగర్ పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రచురణకర్త ఎర్రవరం బాల ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి ప్రధాన అర్చకు లు వెంకట లక్ష్మీ నరసింహమూ ర్తి ద్వారా రూపొందించబడిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు కల్వకొలను వెంకట వరప్రసాద్, బ్రాహ్మణ సంఘం నాయకులు పట్టణ రామాలయంలో ఆదివారం ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణ సంఘం నాయకులు ఆలయఅర్చకులు పాల్గొన్నారు

# నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం నేడే

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 21 , ప్రభాతవార్త :

మండలంలోని 11 గ్రామ పంచాయితీలలో సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్ లు నేడు ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. . ఈనెల17న జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన వీరికి ప్రమాణ స్వీకారం చేయించడానికి ప్రత్యేక అదికారులను కేటాయించినట్లు ఎంపీడీవో సుమంత్ రెడ్డి ఆదివారం తెలిపారు ప్రత్యేక అధికారులతో మొదటి సమావేశం నిర్వహించి ప్రమాణ స్వీకరణ చేయించనునట్లు చెప్పారు గ్రామ పంచాయతీలను సున్నలు వేసి కొబ్బరిమట్టలతో స్వాగత తోరణాల తో అలంకరించి ముస్తాబు చేసుకుంటున్నారు. ప్రమాణ స్వీకరణ కార్యక్రమా నికి ఆయా అభ్యర్థులపార్టీల నాయకులను ,అభిమానులు, వారిబంధువులను, స్నేహితులను ఇన్విటేషన్ల ద్వారా ఆహ్వానిస్తున్నారు.

# కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు నేడు ప్రమాణ స్వీకారం

## చేయనున్న 828 మంది మహిళా సర్పంచులు

## రంగులతో ఆకర్షణీయంగా ముస్తాబైన గ్రామపంచాయతీల

## భవనాలు నేడు మొదటి సమావేశం నిర్వహాపర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నేడు గ్రామపంచాయతీల నూతన పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. రెండు సంవత్సరాల పాటు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వము ఎన్నికలను నిర్వహించగా కొత్త పాలకవర్గాలు ఎన్నికయ్యాయి. నేడు నూతన పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈనెల 18 వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో విజయోత్సవ సంబరాలు నిర్వహించలేదు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ర్యాలీలు, సభలు, బాణాసంచా కాల్చడం నిలిపివేశారు. నేడు ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు ఊరేగింపులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ భవనాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రంగులు వేశారు. మైనర్ మరమ్మతులు ఉండడంతో చేయించారు. రంగులు వేయడంతో గ్రామపంచాయతీల భవనాలు ఆకర్షణీయంగా తయారయ్యాయి. కొన్నిచోట్ల నూతన గ్రామపంచాయతీ భవనాలను నిర్మించి ప్రారంభించారు. నూతన భవనాలలో కొత్త సర్పంచులు కొలువుదీరనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు పక్కా, కొత్త భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. దీంతో నిర్మాణ పనులు చేపట్టి ప్రారంభోత్సవం చేశారు. సదరు కొత్త భవనాల్లో నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను చేపట్టనున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు నల్లగొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1782 గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గాలు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 217 మంది మహిళా సర్పంచులు, నల్లగొండ జిల్లాలో 410 మంది మహిళా సర్పంచులు యాదాద్రి భువనగిరి జిల్లాలో 201 మంది మహిళా సర్పంచులు మొత్తంగా 828 మంది మహిళా సర్పంచులు ప్రమాణ స్వీకారం నేడు చేయనున్నారు. ప్రభుత్వము రిజర్వేషన్లు కల్పించడంతో మహిళా సర్పంచులు కూడా 50!! వరకు ఎన్నికయ్యారు. మహిళా సర్పంచులు కూడా గ్రామాభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వహించనున్నారు. విద్య,ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్న మహిళలు రాజకీయ రంగంలో కూడా రాణిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో పాటు సమానంగా వివిధ రంగాలలో పోటీ పడుతున్నారు. పాలకులు కూడా మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి పొదుపు పాటిస్తూ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. కుటుంబాలను పోషించుకుంటున్నారు. మధ్యాహ్న భోజనం పథక నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యత కూడా మహిళలకు అప్పగించారు. అంగన్వాడి కేంద్రాలను నిర్వహించే బాధ్యత కూడా మహిళలకు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు ఎక్కువ శాతం వినియోగించుకుంది మహిళలే. ప్రభుత్వం కూడా మహిళలకు వివిధ రంగాలలో పెద్దపీట వేస్తుంది. పెట్రోల్ బంకులు కూడా మహిళలకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ మరోవైపు సర్పంచులుగా ఎన్నికైన మహిళలు గ్రామ అభివృద్ధిలో కూడా ప్రధాన భూమిక వహించనున్నారు. కాగా నేడు ప్రమాణస్వీకారం అనంతరం నూతన పాలకవర్గాలను పలువురు సన్మానించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రమాణ స్వీకారోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడంతోపాటు సన్మాన కార్యక్రమాలు కూడా చేయనున్నారు. మొదటి సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ లు గ్రామాభివృద్ధికి సంబంధించి మాట్లాడుతారు. మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులు అంతగా ముందుకు సాగలేదు. నిధుల కొరతతో పెండింగ్ లో ఉన్నాయి. నూతన పాలకవర్గాలకు సమస్యలు సవాలుగా మారనున్నాయి. ప్రజలు ఎంతో నమ్మకంతో విశ్వాసంతో గెలిపించిన నేపథ్యంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాల్సిన బాధ్యత నూతన పాలకవర్గాలపై ఉంది. ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నూతన పాలకవర్గాలు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

## లోక్ అదాలత్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి:జడ్జిలు సబిత, శిరీష

*రామన్నపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

లోకాదాలత్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్



సివిల్ జడ్జి ఎస్. శిరీష, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బి .సత్తయ్యలు సూచించారు. రామన్నపేట జ్యూడిషల్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డ గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిమినల్ కేసులు 112 ఫ్రీ ఎడ్యుకేషన్ కేసులు రెండు బ్యాంకు కేసులు 9 పిటి కేసులను పరిష్కరించుకున్నారు. అలాగే బ్యాంకు కేసుల ద్వారా ఐదు లక్షల 95 వేల 169 రూపాయల అమోంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ వారి సమయం డబ్బులు వృధా చేసుకోకుండా రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు పలుమండాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది లీగల్ సర్వీస్ టీం సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మందుల సామెల్ ను మర్యాద పూర్వకంగా కలిశిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 21 (ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ ను తిరుమలగిరి లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ మరియు వార్డ్ సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ గారు, ఉపసర్పంచ్ మామిడి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహారాజ్, మూసి మాజీ ఛైర్మెన్ అలువాలా వెంకటస్వామి, పోతరాజు శ్రీను, కోమరి మహేష్, సాయిని మనోహర్, గుర్రాల సంతోష్, నవీన్ పాల్గొన్నారు. అంతేకాకుండా, వార్డ్ సభ్యులలో సాయిని కళమ్మ వీరస్వామి, నోముల కార్తీక్, మామిడి మల్లేష్, అంకిరెడ్డి ప్రవీణ్, మాతంగి రేణుక సైదులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా చేశారు.ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ,"గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ నాయకత్వం మరియు గ్రామస్థుల మద్దతుతో గ్రామ సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలన్నారు." సన్మానం కార్యక్రమం ముగింపులో నాయకులు మరియు గ్రామస్తులు ఒకరికొకరు అభినందనలు వ్యక్తం చేశారు.

## విధ విభాగల అధికారులతో దేవస్థానం ఈఓ వెంకట్రావ్ సమావేశం.

### భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించే అంశాల పై చేర్చ.

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 21,ప్రభాతవార్త:*

యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు దేవస్థాన ఈఓ ఎస్. వెంకట్రావ్ వైదిక కమిటీ,వివిధ విభాగాల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థాన పరిపాలన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని కార్యక్రమాలు సక్రమమైన ప్రణాళికతో, విభాగాల మధ్య సమన్వయంతో, నిర్ణీత కాలవ్యవధిలో అమలు చేయాలని వారు స్పష్టంగా ఆదేశించారు. ఇట్టి సమావేశంలో ఉపకార్యనిర్వహణాధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇరువురు ప్రదాన అర్చకులు, వేద పండితులు, ప్రదాన పురోహితులు, శివాలయం ప్రదాన అర్చకులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొనారు. భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు నూతన సేవలను ఆమోదించడం జరిగింది1. సహస్ర దీపాలంకార సే వరోజులు : ప్రతి స్వాతి నక్షత్రం అలాగే ఏకాదశి రోజు సమయం : సాయంత్రం 6.00 గంటలకు టికెట్ రుసుము : దంపతులకు రూ.500/ ప్రసాదం : రెండు లడ్డులు (ప్రతి ఒక్కటి 100 గ్రాములు) ప్రారంభం : వైకుంఠ ఏకాదశి నుండి.2. తోమాల సే వరోజు : ప్రతి బుధవారం సమయం : ఉదయం 6.15 గంటల నుండి 6.45 గంటల వరకు టికెట్ రుసుము : దంపతులకు రూ.500/ ప్రారంభం : వైకుంఠ ఏకాదశి నుండి.3. తులాభారం సే వసమయాలు : ప్రతి రోజు దర్శన సమయాలలో ప్రసాదం : ఒక శెల్లా, ఒక కణుమ ఇవ్వబడును ఏర్పాట్లు : తూకం కొలిచేందుకు నాణేలు మరియు బెల్లం ఏర్పాటు చేయబడును విధానం : భక్తులు తూకానికి సమానమైన విలువను చెల్లించవలెను; తమకు ఇష్టమైన వస్తువులను కూడా తీసుకురావచ్చును ప్రారంభం : వైకుంఠ ఏకాదశి నుండి.4. కొత్త వాహన సేవలు తి) సూర్యప్రభ వాహన సే వరోజులు : ప్రతి ఆదివారం, అలాగే రథసప్తమి రోజు సమయం : ఉదయం 7.00 నుండి 7.30 గంటల వరకు టికెట్ రుసుము : దంపతులకు రూ.1000/ ప్రసాదం : ఒక శెల్లా, ఒక కణుమ ఇవ్వబడును ప్రారంభం : 01022026 నుండి (మాఘ పౌర్ణమి – ఆదివారం) తీ) చంద్రప్రభ వాహన సే వరోజు : ప్రతి పౌర్ణమి రోజు సమయం : సాయంత్రం టికెట్ రుసుము : దంపతులకు రూ.1000/ ప్రసాదం : ఒక శెల్లా, ఒక కణుమ ఇవ్వబడును ప్రారంభం : 01022026 నుండి (మాఘ పౌర్ణమి)వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల సమీ క్షరాబోయే వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై కూడా సమావేశంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టవలసిన పనులను చర్చించి, అవసరమైన సూచనలు అందిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా, కొత్తగా ప్రవేశపెట్టిన సేవలు అలాగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, గిరి ప్రదక్షిణ ప్రారంభ స్థలంలో శ్రీ నరసింహ స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు వైదిక కమిటీ సూచనల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారిగా శాఖాధిపతులతో రివ్యూ.ఈ సమావేశంలో దేవస్థానానికి సంబంధించిన వివిధ ఆదాయ శీర్షికలపై, ముఖ్యంగా అద్దెలు, లీజులు తదితర ఆదాయ వనరులపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రతి విభాగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిశీలించి, ఆదాయంలో పెరుగుదల, తగ్గుదలకు గల కారణాలపై విస్తృతంగా చర్చించారు. దేవస్థాన ఆదాయం మరింత పెరిగే విధంగా సహాయ కార్యనిర్వాహణాధికారులు, సూపరింటెండెంట్లు అందరూ ఆదాయ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యనిర్వాహణాధికారి ఆదేశించారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థాన ప్రాంగణంలో ఈవీ (ఎలక్ట్రిక్ వాహన) ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు గైకొనుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు.దేవస్థాన సంప్రదాయాలను కాపాడుతూ, పారదర్శకతను నిలుపుతూ, భక్తులకు సౌకర్యవంతమైన, ఆధ్యాత్మికంగా తృప్తికరమైన అనుభూతిని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని దేవస్థాన ఈఓ ఎస్.వెంకట్రావ్ మరోసారి స్పష్టం చేశారు.

